స్థాపితము 1923 రిజిస్టరునెం. 292

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 299 - :: హైదరాబాద్ గురువారం 16-11-1961 : : - 4 పేజీలు 7 నయాపైసలు

101566

కమ్యూనిస్టు కార్పొరేటర్ కాంగ్రెసులో చేరిక

పద్మారావునగర్ నియోజక వర్గంలోని మరోవందమందితో సహా

హైదరాబాద్, నవం 15

సికింద్రాబాద్ కమ్యూనిస్టు కార్పొరేటర్ శ్రీ ఎం. వి. కుమార్ కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా యిచ్చి కాంగ్రెసులో చేరారు. ఆయన పద్మారావునగర్ నియోజకవర్గంనుండి ఎన్నికైనారు. ఆనియోజకవర్గం లోని వంద మంది కమ్యూనిస్టు కార్యకర్తలు కూడా కాంగ్రెసులో చేరారు.

ఏలూరు ఆర్.టి.సి. గరాజ్‌లో ప్రమాదం

బస్సు ఢీకొన్నందున ఒకరి మృతి, నలుగురికి గాయాలు

ఏలూరు, నవం 15

స్థానికంగాఉన్న రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వారి గరాజ్‌లోకి నడుపబడుతున్న ఒకబస్సు గోడకు ఢీకొన్న ఫలితముగా బస్సుకు గోడకు మధ్యపడి గరాజ్ వాచ్‌మన్ మరణించాడు, మరోనలుగురు గాయపడ్డారు. ఆ సమయంలో బస్సును నడిపిస్తున్న గరాజ్ హెల్పర్ అరెస్టు చేయబడినాడు.

పోంబేసు అణచబోయిన కాంగో ఉపప్రధాని తిరుగుబాటు

ఫిజోకు బ్రిటిష్ పౌరస్వత్వం

ఈ నెల ఆరవ తేదీనుండి ఇవ్వబడిన వైనం

లండన్, నవం 15

నాగ తిరుగుబాటు నాయకుడు ఎ. జె. ఫిజోకు బ్రిటిష్ పౌరస్వత్వం ఇవ్వబడినందున నాగజాతి ప్రయోజనాలకు కలుగుతున్న నష్టమేమీలేదని ఇండియా హౌస్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఈ నెల 6 వ తేదీ నుండి ఫిజోకు బ్రిటిష్ పౌరస్వత్వం ఇవ్వబడింది.

ఫిజో జన్మతః భారతీయుడు. ఇంగ్లాండులో ఒక సంవత్సరం నివాసాన్ని పూర్తి చేసినందున ఆతను బ్రిటిష్ పౌరస్వత్వాన్ని పొందుటకు అర్హుడైనాడు ఐతే ఇప్పుడు ఫిజోను బ్రిటన్, యునైటెడ్ స్టేట్సు లేక ఐక్యరాజ్యసమితిలో భారత వ్యతిరేక ప్రచారాన్ని చేయనివ్వడంలేక చేయనివ్వకపోవడం ఇప్పుడు పూర్తిగా బ్రిటన్ బాధ్యత. కాని భారత ప్రభుత్వము ఫిజోను బ్రిటిష్ పౌరునిగా భారత వ్యతిరేక ప్రచారం చేయనివ్వదని ఉభయ దేశాల స్నేహసంబంధాలు చెడనివ్వదని తలుస్తున్నామని ఈతనన్నారు.

.....

మెక్సికోకు భారతప్రధాని రాక

మెక్సికో, నవంబరు 15

భారతప్రధాని లాస్ ఏంజిల్స్‌నుండి భారత కాలమానం ప్రకారం నేటి వేకువజామున 4-20 ని ము ప్రాలకు మెక్సికోకు చేరుకున్నారు. వీరు మెక్సికో ప్రభుత్వ అతిథిగా వాలుగు రోజులపాటు ఆ రాజ్యంలో పర్యటిస్తారు.

.....

వర్ణచిత్రాల, శిల్పాల ప్రదర్శన

బహుమతుల ప్రకటన

న్యూఢిల్లీ, నవం 15

ఆకాశవాణి రజతోత్సవ సందర్భములో వర్ణచిత్రాలు, శిల్పాల ప్రదర్శన ఏర్పాటుచేయబడింది. భారతదేశములో రేడియో ప్రసారానికి సంబంధించిన అంశాలపై వర్ణ చిత్రాలనూ, శిల్పాలనూ, కళాకారుల వద్ద నుంచి ఆహ్వానించారు. బహుమతి నిర్ణాయక సంఘం ఈపోటీకివచ్చిన వర్ణచిత్రాలను శిల్పాలను పరిశీలించి కింది వాటికి బహుమతు లివ్వాలని నిర్ణయించింది.

శ్రీ పి. భీమ్‌రాజ్ చిత్రించిన "పేరణ" అనే నీటి రంగుల చిత్రానికి వెండిపళ్ళెం, రు. 400ల బహుమతి శ్రీ ఓం ప్రకాశ్ చిత్రించిన "స్వర మాధుర్యం" అనే తైలవర్ణ చిత్రానికి రు. 4 వందల బహుమతి. శ్రీ ఎం. ధర్మజ్ చెక్కిన శిల్పం "సితార్ వాద్యగాడు" కు రు. 400 ల బహుమతి, శ్రీ జయంత్ తె. పారిఖ్ గీసిన 'తంబురావిందాం' అనే రేఖాచిత్రానికి రు. 250 లు బహుమతి లభించాయి. ఈ ప్రదర్శనం ఇక్కడ బాడ్‌కాస్టింగ్ భవనములో నవంబర్ 12 న ప్రారంభమయింది. 18 వ తేదీవరకు కొనసాగుతుంది.

ఉస్మానియా గ్రాడ్యుయేట్సు అసోసియేషన్

రాఫిల్

ఒక రూపాయి టిక్కెట్టుకొని

ఉస్మానియా యూనివర్సిటీ ఎండోమెంట్ ఫండ్

మొదలగు వాటికి విరాళమొసగండి.

రు. 25,000; రు. 10,000; రు. 5,000.

మరియు 185 ఇతర నగదు బహుమతులు.

టిక్కెట్లు లభించు ప్రదేశములు:- ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, ఉస్మానియా యూనివర్సిటీ మరియు తదితర కళాశాలలు.

ఉన్నతవిద్యాభ్యాసానికై ప్రభుత్వ ఋణాలు

ఈ సంవత్సరం రు. 4 లక్షలు మంజూరు

హైదరాబాద్, నవం 15

ఇంజనీరింగు, మెడికల్, వ్యవసాయ, పశువైద్య శాస్త్రముల నభ్యసించు విద్యార్థులకు ఈ సంవత్సరము (1961-62) కూడా ఋణ సౌకర్యాలను కొనసాగించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది

విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాల నభ్యసించు విద్యార్థులకు వడ్డీలేని అప్పులు యిచ్చుటకు గతసంవత్సరం ప్రభుత్వం ఒకపథకాన్ని ప్రవేశపెట్టి 8 లక్షలు ప్రత్యేకించినందున ఉన్నత విద్యలనభ్యసించు విద్యార్థుల కెందరికో లాభము చేకూరింది. ఈ సంవత్సరానికి కూడా 4 లక్షల రూపాయలను ప్రభుత్వము మంజూరు చేసింది, ఈ 4 లక్షల లేటాయింపు కింది విధంగా ఉంది.

సాంకేతికవిద్యాశాఖ రు. 1486 0 పాతవారికి, 5 ఇంజనీరింగు కళాశాలలో 5 గురికి ఋణాలిచ్చుటకు 5వేల చొప్పున 25 వేలు, 14 పాలిటెక్నిక్‌లకు ఒక్కొక్క దానిలో 4 గురికి ఋణాలిచ్చుటకు మొత్తం రు. 45600

వైద్యము: రు 73 వేలు పాతవారికి, ప్రతి వైద్యకళాశాలలో 8 గురికి నూతనముగా ఋణాలిచ్చేందుకై 7 వైద్యకళాశాలలకు మొత్తం 56వేలు,

పశు వైద్యము: పాతవారికి 21600, నూతనముగా 2 కళాశాలల లో నూ ప్రతిదానిలో 12 గురికి ఋణాలిచ్చేందుకు రు. 19200, వ్యవసాయ విద్యార్థులకు నూతనముగా 16 వేలు.

కటాంగా ప్రత్యేకత

న్యూయార్క్, నవంబర్ 15

కటాంగా ప్రత్యేక అస్తిత్వాన్ని రద్దు చేయడానికై తగు చర్యలు వెంటనే తీసుకోవాలని భద్రతా మండలిలో గత రాత్రి సిలోన్ లైబీరియాఐక్యఅబ్‌రిబ్లిక్‌లు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

ఫ్రాన్స్‌లో 15 వేల అల్జీరియన్ ఖైదీలు

ఆఫ్రికా ఆసియా రాజ్యాల ప్రతినిధివర్గాల ఆందోళన

న్యూయార్క్, నవం 15

ఫ్రాన్సులో నిర్బంధంలో ఉన్న 15 వేల అల్జీరియన్ ఖైదీల పరిస్థితి పట్ల ఆఫ్రికా ఆసియా రాజ్యాల ప్రతినిధి వర్గాలు తమ ఆందోళనను వ్యక్తము చేశాయి.

45 ఆఫ్రికా ఆసియా రాజ్యాల గ్రూపు ఒక ప్రతినిధి వర్గాన్ని సమితి శాశ్వతాలిక కార్యదర్శి యుథాంట్ వద్దకు ఈఅంశాన్ని సమితి జనరల్ అసెంబ్లీ సమావేశములో చర్చకు తెప్పించే విషయాన్ని ఆలోచించుటకు నిర్ణయించింది.

బ్రిడ్జికూలి ఇదరిమృతి

కలకత్తా, నవం 15

జల్‌పాయ్‌గురి పట్టణంవద్ద టీస్టా నదిపై ఉన్నట్టి ఒక బ్రిడ్జి కూలిపోవడం వల్ల ఇద్దరు చనిపోయారు. మరో యిద్దరు గూడా కన్పించడంలేదు కాని వారికొరకై వెదకడం జరుగుచున్నది

.....

ఢిల్లీకి 21 వ తేదీన ప్రధాని నెహ్రూ రాక

న్యూఢిల్లీ, నవం 15

ప్రధాని నెహ్రూ తమ అమెరికా పర్యటన నుండి ఈ నెల 20 న భారత దేశానికి తిరిగి వస్తారు. నవంబర్ 19న కైరో ప్రెసిడెంట్ నాసర్‌తో సంప్రదింపులకై గడుపుతారు.

శ్రీ సంజీవరెడ్డి వద్దకు కాంగ్రెసు తీర్థ ప్రజ

ప్రయివేటు కార్యక్రమాలు కూడా మానుకొని దాదాపు 300 మందిని కలిశారట

హైదరాబాద్, నవం 15

తెలంగాణ జిల్లాల పర్యటన ముగించుకొని నగరానికిచేరుకున్న కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నేడుసంస్థ వ్యవహారాలు ఏమీ పట్టించుకోకుండా తన చిన్నబావమరిది పెండ్లి వేడుకలు తిలకించదలిచినప్పటికీ కాంగ్రెస్ టికెట్ల వ్యవహారంలో అనేకమంది ఆయనను వదలనే లేదు. శ్రీ సంజీవరెడ్డి చివరకు తన ప్రయివేటు కార్యక్రమాలే తగ్గించుకొని తనను కలువడానికివచ్చిన వారితో గడిపారు.

ఆయనను కలవ వచ్చినవారు బావమరిది పెండ్లికై రెడ్‌హిల్స్ వెళ్ళిన శ్రీ సంజీవరెడ్డిని అక్కడనే కలిసి ఆయనతోపాటు ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇంటిదాకావచ్చారు. శ్రీ సంజీవరెడ్డి మధ్యలో శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఇంటివద్ద ఆగారు. మళ్ళీ పెండ్లికి పోవడం మానుకొని ఆయన లేక్‌వ్యూ అతిథిగృహానికి వచ్చారు. అక్కడ సాయంత్రము ఆరుగంటల వరకూ శ్రీ సంజీవరెడ్డి దాదాపు 300 మందితో కలిసి మాట్లాడారు.

మొట్టమొదట ఆయనను కలిసిన వారు 12 మందిగల మహిళా ప్రతినిధి వర్గం వారిలో శ్రీమతులు మానుమా జేగం, సీతాయుర్థవీర్, రోడామిస్త్రీ శాంతాబాయి, సుమిత్రాబాయి, లక్ష్మీ కాంతమ్మ తదితరులు ఉన్నారు. 15 శాతం ప్రాతినిధ్యం తమకివ్వబడాలని మహిళలకు కేటాయించిన స్థానాలు గడ్డువి అని తెలిపారట.

తరువాత ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ల రాయబారవర్గం ఒకటి శ్రీ సంజీవ రెడ్డిని కలిసింది.

హైదరాబాద్ జిల్లా రాజకీయకార్యకర్తల సమ్మేళనం కన్వీనర్‌లు శ్రీ కె. పరమయ్య, కె. లక్ష్మీనారాయణలు గల మరో ప్రతినిధివర్గం కూడా కాంగ్రెసు అధ్యక్షుని కలిసి జిల్లా నుండి యిప్పుడున్న ఎం.ఎల్.ఏ లలో 8 వ వంతుమందిని తప్పక తొలగించి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని కోరింది

సాయంత్రానికి ఆయనను ప్రదేశ్ అధ్యక్షుడు శ్రీ వల్లంరాజు, ఉపముఖ్యమంత్రి శ్రీ రంగారెడ్డి వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి కలిశారు. విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు ఆర్థికశాఖమాజీకార్యదర్శి శ్రీ దామోదరంరెడ్డి కూడా శ్రీ సంజీవరెడ్డిని కలిశారు.

ఈ ఇంటర్వ్యూలన్నీ ముగిసినాక అప్పుడు శ్రీ సంజీవరెడ్డి తనబావమరిది పెండ్లి విందుకు వెళ్లారు. శ్రీ సంజీవ రెడ్డి రేపు జిటిలో ఢిల్లీ వెళ్తారు. (ఎ.ఎన్.ఎస్)

ఫిన్‌లాండ్ పార్లమెంటు రద్దు

ఫిబ్రవరి 4, 5 తేదీలలోఎన్నికలు

హెల్‌సింకి, నవంబర్ 15

ఫిన్‌లాండ్ అధ్యక్షులు ఉర్హోకెకొనన్ గత రాత్రి ఫిన్నిష్ పార్లమెంట్‌ను రద్దుచేశాడు.

ఇప్పుడు ఫిన్‌లాండ్ పార్లమెంటుకు ఎన్నికలు ఫిబ్రవరి 4, 5 తేదీలలో జరుపబడుతవి. ఇప్పటి పార్లమెంటు సంరక్షక హోదాలో ఫిబ్రవరి 17 వరకు కొనసాగుతుంది

.....

శ్రీఆకురాతి చలమయ్యకు సన్మానం

ఢిల్లీ ఆంధ్ర సమితిచే

న్యూఢిల్లీ, నవంబరు 15

సాహిత్య అకాడమీవారిటాగూర్ బహుమతి నందుకొన్న శ్రీఆకురాతి చలమయ్యకు గత ఆదివారంనాడు ఢిల్లీ ఆంధ్ర సమితి సన్మానంచేసింది. సన్మాన సభకు కేంద్ర మంత్రి డా॥ బెజవాడగోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఆచార్య రాయప్రోలు సుబ్బారావు, సుందరాచారి (మాతెలుగుతల్లికిమల్లెపూదండ గేయ రచయిత) ప్రభృతులు సభలోమాట్లాడారు. శ్రీచలమయ్య ఆంధ్ర సమితి తమకు చేసిన సన్మానికి కృతజ్ఞతలు తెలుపుతూ తెలుగు సాహిత్యంపైవిశ్వకవి రచనల ప్రభావము బాగావున్నదన్నారు.

సమితికి కొత్తసమస్య: కేంద్ర ప్రభుత్వ రాయబార వైఫల్యం

నగరంలో దాదాపు 60 వేల సైకిళ్ళు, 40 సినిమా హాళ్ళు

హైదరాబాద్, నవం 15

ఈయేడాదిహైదరాబాద్‌లో 29688 సొంత సైకిళ్లకు 12350 టాక్సీ సైకిళ్ళకు అలాగే సికింద్రాబాదులో 14690 సొంతసైకిళ్ళకు, 2935 టాక్సీ సైకిళ్ళకు కార్పొరేషన్ లైసెన్సులిచ్చినట్లు కమీషనర్ సెటిమామేశములో తెలియజేశారు.

సివిల్ సప్లయిస్ గోదాములలో స్టాకులు లేనందున చవుకధరల దుకాణాలకు తగినంత బియ్యం, గోధుమ, చక్కెర సప్లయి చేయలేకపోతున్నామని కూడా ఆయన చెప్పారు.

హైదరాబాదులో 31, సికింద్రాబాదులో 9 సినిమా థియేటర్లున్నాయనీ హైదరాబాద్‌లోని 11 హాళ్ళవారు, 12902 లు సికింద్రాబాదులోని నాలుగు హాళ్ళవారు, 9426 లు ఆస్తి పన్ను బాకీ ఉన్నారనీ కూడా కమీషనర్ తెలిపారు. (ఎ.ఎన్.ఎస్)

— —

లాలాగూడా (తుకారాం గేట్) శాలీనగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి మహోత్సవాలు ఈనెల 17 వ తేదీనుంచి 22 వ తేదీవరకు వైభవముగా జరుగుతాయి. ఈసందర్భంలో రోజూ ప్రాతఃకాలమందు అర్చనలు, సాయంత్రములందుభజనలు, హరికథా కాలక్షేపములు నిర్వహించబడుతవి.

కఠినచర్యలకు సర్వసన్నద్ధం కావాలని తనదళాలకు సమితి ఆదేశం

లియొపాల్డువిల్, నవం 15

కాంగోలో కటాంగా సమస్యతో పాటు యిప్పుడు లుముంబా అనుకూల కాంగో ఉపప్రధాని గిజెంగా నాయకత్వాన గల 2 వేల మంది కాంగో సైనికులు కాంగో కేంద్ర ప్రభుత్వంమీద తిరుగుబాటుకు సిద్ధపడి కివూ రాష్ట్రాన్ని హస్తగతం చేసుకొని కూర్చోడంతో మరో తీవ్ర సమస్య కూడా ఐక్యరాజ్య సమితికి ఎదురైంది. గత శనివారంనుండి గిజెంగాసైనికులు బందీచేసిన 18 మంది సమితి ఇటాలియన్ వైమానికుల్ని విడిపించడానికి జరుగుతున్న ప్రయత్నాలు విఫలిస్తే కఠిన చర్యలు తీసుకోడానికి సమితి అధికారులు తమ సేనలకు ఉత్తర్వులు జారీ చేశారు.

లియొపాల్డువిల్‌కు రాకుండా స్టేన్లివిల్‌లోనే ఉండిపోయిన కాంగో ఉపప్రధాని గిజెంగా తన సేనల్ని నడిపి కివూ రాష్ట్రాన్ని ఉత్తర కటాంగాలోని ఆల్బర్టువిల్‌ను స్వాధీనం చేసుకొని అక్కడ నిలిచి దాదాపు కాంగో కేంద్ర ప్రభుత్వంమీద తిరుగుబాటును ప్రారంభించాడు. కివూ రాష్ట్రప్రధాన పట్నం కిండూకుసమితి మలయా సైనికుల నిమిత్తం పరికరాలు తీసుకువెళ్లిన 18గురు ఇటాలియన్ వైమానికుల్ని గిజెంగాసేనలు బైదుచేశాయి. వారిని విడువవలసిందిగా సమితి కోరినా వారు వినలేదు. ఆల్బర్టువిల్ లోకూడా ఈతిరుగుబాటు సేనలు ఇష్టంవచ్చినట్లు ప్రవర్తిస్తూ చాలా అరాచకాలు చేస్తున్నాయి, రోడ్లకు అడ్డుకట్టలు వేస్తున్నారు. వాటిని తొలగించివేసి, కాంతిభద్రతలకు అడ్డు వచ్చేవారిపై తీవ్రచర్యలు తీసుకోడానికి సమితి ఆల్బర్టువిల్ లోని తన సాయుధ శకట దళాధిపతి సాకేకు అధికారాలిచ్చింది

సమితి వైమానికుల్ని విడిపించడానికై కాంగో కేంద్ర ప్రభుత్వ హోమ్ మంత్రి క్రిస్టోఫర్ బె న్యె, స్టేన్లివిల్ దళాల అధిపతి జనరల్ విక్టర్ లుండులాలు కిండూ నగరానికి నేడు చేరగా వారు వెంటనే తిరిగి పోకపోతే చంపుతామని గిజెంగా దళాలు బెదిరించాయి. చివరకు వారు కిండూ నుండి వెళ్ళి స్టేన్లివిల్ చేరారు. అక్కడి సేనలు కూడా తిరుగుబాటు కాంచకుండా వీరు స్టేన్లివిల్‌లో ప్రయత్నించగలరని తెలుస్తున్నది.

సమితి అధికారులిప్పుడు కాంగోలో ఎక్కడ తిరుగుబాటు వాతావరణము కనిపించినా అణచడానికై కేంద్ర ప్రధాని అదాలాతో సమాలోచనలు సాగిస్తున్నారు, అవసర చర్యలకు సిద్ధంగా ఉంచబడిన సమితి విమాన దళం తిరుగుబాటు కేంద్రాలపై బాంబుల ప్రయోగానికి కూడా సిద్ధముగా ఉంది. లొంగకపోతే బాంబు ప్రయోగం చేస్తామని సమితిప్రకటించినప్పటికీ గిజెంగా సేనలు వినలేదు.

ఆల్బర్ట్ విల్‌ను ఆక్రమించుకున్న కాంగో సేనలు (గిజెంగా వర్గం) బందిపోట్లవలెప్రవర్తిస్తున్నట్లుసమితిప్రధాన ప్రతినిధి జార్జిఇవాన్ స్మిత్ నేడన్నాడు. 200 మంది మలయా సైనికులున్న కిండూ కేంద్రాన్ని 700 మంది తిరుగుబాటుసైనికులు ముట్టడించి ఉన్నారట. ఈతిరుగుబాటుసైనికులకు గిజెంగాయే నాయకత్వం వహిస్తున్నట్లు సమితి వర్గాలు కూడా అనుమానిస్తున్నాయి.

ప్రస్తుత పరిస్థితి ప్రకారం కాంగో కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలు విఫలమైనట్లు స్పష్టమవుతున్నది. ఈలోగా కాంగోలోని సమితిసర్వసేనాని జనరల్ సీన్ మెకోన్. కటాంగాలోని సమితి ప్రధానప్రతినిధి డా॥ కోనార్ క్రిస్టీన్‌లు సమితి ఉన్నత కార్యదర్శి యుథాంట్ పిలుపుపై యీ రాత్రి బయలుదేరి న్యూయార్క్‌కు వెళ్ళుతున్నారు.

ఆల్బర్టువిల్‌లో సమితి మారణహోమం కావిస్తున్నదంటూ కటాంగా హోంమంత్రి మునాంగో నేరుపాపోయాడు. ఆల్బర్టువిల్ ఎప్పటికయినా కటాంగాదే అవుతుందని అక్కడ బాయినెట్ల రాజ్యం ఏర్పడిందనీ అతడు విమర్శించాడు. కటాంగా విదేశాంగమంత్రి కింబా ఒక ప్రకటనచేస్తూ కటాంగా మీద బెదిరింపులు మానివేసి ఆల్బర్టువిల్‌లో దురాగతాలు మానివేస్తే మానూ మరో మంత్రి లియొపాల్డువిల్‌కు చర్చలకు వెళ్ళేట్లు అయిదురోజుల క్రితమే కాంగో ప్రభుత్వానికి తెలుపగా కాంగో ప్రభుత్వం నుండి నిన్న నిరాకరణ జవాబువచ్చిన దని చెప్పాడు.

.....

ప్రేలుడువల్ల ఒకరి మరణం

హైదరాబాదు, నవం 15

విశాఖపట్నంజిల్లా పీడికుడగ్రామం నెమల మండయ్య అనే వ్యక్తి ప్రేలుడు ప్రమాదంలో మరణించాడు. అతను స్వంత వాడకానికై టపాకాయలు తయారు చేస్తున్నప్పుడు ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తున్నది. ప్రమాదం జరిగిన సమయంలో అక్కడ నిల్చుని వున్న గునాలాసాహెబు అనేవ్యక్తికి గాయాలు తగిలాయి.

కార్పొరేషన్ సమావేశంలో గందరగోళం

యు. సి. సి. సభ్యుని బైటికి పంపించడానికి మేయర్ చప్రాసీల్ని పిలిచిన సంఘటన

హైదరాబాద్, నవంబర్ 15

అధ్యక్ష స్థానాన్ని అగౌరవపరిచే ధోరణిగల చేష్టలు ప్రదర్శిస్తున్నట్లు పేర్కొని మేయర్ శ్రీ రామ్మూర్తినాయుడు కార్పొరేషన్ చప్రాసీల్ని పిలిచి యునైటెడు సిటిజన్స్ కమిటీ సభ్యుడు నిజాముద్దీన్‌ను బయటికి పంపించవలసిందిగా ఉత్తర్వు ఇవ్వడంతో నేటి సాయంత్రం హైదరాబాదు కార్పొరేషన్ సమావేశములో కొంతసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

కార్పొరేషన్ స్పెషల్ కమిటీ నెలకొకసారి సమావేశం కావాలనీ దాని సభ్యులు కార్పొరేషన్ శకటాలు వాడుకుంటూ తరుచు తనఖీలకుపోరాదనీ ప్రభుత్వం పంపిన ఒక ఆదేశం చర్చించబడుతున్న తరుణంలో యీ గందరగోళం జరిగింది చర్చ సందర్భముగా మజ్లిస్ సభ్యుడు నిజాముద్దీన్ కార్పొరేషన్ కమిటీలు అక్కరలేమీ లేకపోయినా తరుచు సమావేశము అవుతున్నందున ధన వ్యయం జరుగుతున్నదన్నాడు. ఆ ధనవ్యయానికి సంబంధించిన అంశమేమీ ప్రభుత్వాదేశంలో లేదని మేయర్ తెలిపారు. ఆసమయంలో మేయర్ హఠాత్తుగా నిజాముద్దీన్ వంకకు తిరిగి ఆయన చేష్టలు అధ్యక్షస్థానంపట్ల అగౌరవకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. నిజాముద్దీన్ ఏదోచెప్పబోగా మేయర్ కూర్చోమన్నారు. నిజాముద్దీన్ వినలేదు. దానిపై మేయర్ చప్రాసీల్ని పిలిచారు.

వెంటనే ప్రతిపక్ష సభ్యులంతా లేచి మేయర్ చర్య ప్రజాస్వామ్య వ్యతిరేకమన్నారు. సోషలిస్టు సభ్యుడు శ్రీ గోస్వామి మేయర్‌కు అలాంటి అధికారం లేదన్నారు. ఈగందరగోళంలో సగంమంది లేచి గోలప్రారంభించారు. మున్సిపల్ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీజయాచారి మేయర్ వద్దకు వెళ్ళి సర్దిచెప్పబోగా సభ్యులకు శ్రీ జయాచారిని మేయర్ తమ స్థానాలలో కూర్చోవలసిందిగా కోరారు. ఆ తర్వాత శ్రీ గోస్వామి, యు.సి.సి. నాయకుడు శ్రీ జగ్‌జీవన ప్రసాద్‌లు మేయర్ మధ్య వాగ్వాదం సాగింది. తర్వాత కొంతసేపటికి పరిస్థితి నర్దుకుంది.

దీనిపై కార్పొరేషన్‌సమావేశాలు జరుగుతున్నప్పుడు పబ్లిక్ గ్యాలరీలోకి ప్యాసులుంటేనే అనుమతించే పద్ధతిని ప్రవేశపెట్టడానికి మేయర్ శ్రీ రామ్మూర్తినాయుడు ఆదేశించారు.

ప్రభుత్వ ఉత్తర్వు మున్సిపాల్టీ వంటి ప్రజాస్వామ్య సంస్థపట్ల జోక్యం కాగలదు కాబట్టి ప్రస్తుతం కార్పొరేషన్ జవాబేమీ ఇవ్వనక్కరలేదని కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ జయాచారి ప్రతిపాదించగా చాలమంది కాంగ్రెసు సభ్యులు ఒకేఒక సోషలిస్టు శ్రీ గోస్వామి బలపరిచారు. మజ్లిస్ సభ్యులు ప్రభుత్వ ఉత్తర్వును అభినందించారు.

ఒక స్వతంత్ర సంస్థ వ్యవహారాలలో ఇలా ప్రభుత్వం జోక్యం తీసుకోడం నిరసించబడాలని శ్రీ నరసింహాచారి, పరిపాలనా యంత్రాంగం లోపభూయిష్టంగా ఉన్నందున కార్పొరేటర్లు తరుచు తనఖీలకు పోవాల్సి వస్తున్నదని శ్రీ సత్యనారాయణశాస్త్రి, పది స్పెషల్ కమిటీలలోనూ మజ్లిస్‌ను ఇతరుల్నికూడా వేసిఉన్నట్లయితే బహుశా వారు ప్రభుత్వ ఉత్తర్వును సమర్థించేవారు కారేమో అని శ్రీ రామారావుడోకిఅన్నారు. దీనిపై మళ్ళీ కొంతగలభా జరిగింది. అప్పుడు మేయర్ తాను కొందర్ని పేరుపెట్టి పిలిచి బైటికి వెళ్ళాలని కోరాల్సి రాగలదన్నారు. పిమ్మట గందరగోళం సర్దుకుంది. ఆ తర్వాత 10స్పెషల్ కమిటీలు ఎన్నుకోబడ్డాయి. వాటిలో మజ్లిస్ సభ్యులెవ్వరూ లేరు. (ఎ. ఎన్. ఎస్.)

ఖాక్సార్ ఉద్యమ పునరుద్ధరణ

ముస్లింలకు సైనిక శిక్షణకై తిరిగి ప్రయత్నాలు

హైదరాబాద్, నవం 15

పాకిస్థాన్‌కు వలసపోయిన అల్లామా ముష్రికీ భారతదేశంలో స్థాపించిన ఖాక్సార్ ఉద్యమం భారతదేశంలోను ప్రత్యేకంగా హైదరాబాద్ నగరములోను పునరుద్ధరించబడుచున్నది.

సాలారె షహర్ (నగర కమాండర్) గా గులాం మొయినుద్దీన్ ఖాన్‌ను నియమించినట్లు ఖాక్సార్ కేంద్ర కార్యాలయంనుండి ఒక ప్రకటన వెలువడింది. మాజీ నగర కమాండర్ మహమ్మద్ అస్గర్ అలీకి ఉద్యమమును క్రమముగా నిర్వహించు బాధ్యతలు అప్పగించబడినవి.

కమాండర్ ప్రతి వారం శిక్షణ పొందువారిని సమావేశపరచి వందనస్వీకారం చేస్తారట.

ధన్‌రాజ్ టెక్స్‌టైల్ మిల్లులు అగ్నికాహుతి

కొన్నిలక్షల ఆస్తినష్టం కలిగివుంటుందని అంచనా

బొంబాయి, నవంబర్ 15

ఉత్తరబొంబాయి పరేల్‌లోనున్న ధన్‌రాజ్ టెక్స్‌టైల్ మిల్లులు నేటి ఉదయము అగ్నికాహుతి అయినవి.

నష్టవివరాలు పూర్తిగా తెలియవు కాని కొన్నిలక్షలే వుంటుందని భావించబడుతున్నది. ప్రాణనష్టమేమీజరుగలేదు.

మధ్యరాత్రి తర్వాత 1 గంటకు రగుల్కొనినఈమంటలను ఆర్పేందుకై 28 ఫైర్ ఇంజన్‌లు అవిరామకృషిచేసి 4 గంటల తర్వాత చల్లార్చగలిగినవి. ఫైర్‌మన్‌లు వచ్చేలోగానే మిల్లులన్నిటికీ దాదాపు నిప్పంటుకొన్నదని, అయితే సమయానుకూలముగా అచటికి చేరినందున నిప్పు ఇతర మిల్లులకు మాత్రం వ్యాపించకుండా అరికట్టబడిందని ఫైర్ బ్రిగేడ్ అధికారిఒకరన్నారు.

80,000 చదరపు అడుగుల మిల్లుల ప్రాంతంలో పూర్తిగా అస్తినష్టమైందని 35,000 చదరపు అడుగులప్రాంతంలో అస్తికి కొంతనష్టంకలిగిందని, పూర్తిగా ధ్వంసమైన వాటిలో స్పిన్నింగ్, కార్డింగ్, సైజింగ్ విభాగాలున్నవని, గుడ్డల గిడ్డంగులు, బాయిలర్ గది నిప్పునుండి కాపాడబడినవని అ అధికారి అన్నారు.

ధన్‌రాజ్ మిల్లు 87,000 కదుళ్ళు, 786 లూమ్‌లు కలిగియుండి 8,000 కార్మికులకు ఉపాధి కల్పించుచుండెడిది.

హిందీ ప్రచారసభ శిక్షక్ ట్రేనింగ్‌కోర్స్‌ఫలితాలు

హైదరాబాదు, నవం 15

గత సెప్టెంబరులో హిందీ ప్రచార సభనిర్వహించిన హిందీశిక్షక్ ట్రేనింగ్ కోర్స్ ఫలితాలు ఇవి:

(దిగువ ఫలితాల్లో బ్రాకెట్లలోని వివరాలు వరుసగా ధియరీ ప్రాక్టికల్స్ విభాగాల్ని తెలుపుతాయి. అంకెలు తరగతిని అక్షరాలు సి అంటే కంప్లిటెడ్, ఎ అంటే అబ్సెంట్, ఎఫ్ అంటే ఫెయిల్డ్ అని తెలుప గలవు.)

2 (2. సి). 4 (3. ఎ). 6 (2 సి) 8 (2. సి). 10 (3. సి). 11 (సి.3) 12 (సి. 3). 15 (2. సి). 16 (ఎఫ్ 3). 20 (సి. 3). 22 (సి. 3). 23 (సి. 3). 24 (సి. 3). 28 (3. సి). 36 (సి. 3). 39 (2. సి). 40 (3. సి). 44 (3. సి). 45 (3. సి). 46 (2. సి). 47 (సి. 3)

25. 26 నంబర్ల ఫలితాలు నిలిపివేయబడ్డాయి.

— —

గత సెప్టెంబరులో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ బి.ఎస్.సి. అగ్రికల్చర్ (1-2-3) పరీక్షాఫలితాలు నవంబర్ 17 వ తేదీ శుక్రవారము పత్రికలలో ప్రకటించబడుతాయి.

అఖిలభారత చేతి పరిశ్రమల సప్తాహం

నవంబర్ 20 నుండి 27 వరకు

దేశమంతటా నిర్వహణ

హైదరాబాదు, నవం 15

7 వ అఖిల భారత చేతి పరిశ్రమల సప్తాహము20నవంబర్ 1961నుండి 27 నవంబర్ వరకు నిర్వహింపబడుతుంది.

ఆంధ్ర ప్రదేశ్‌లో యీసప్తాహము హైదరాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, మహబూబ్‌నగర్, బొబ్బిలి, శ్రీకాకుళం, విశాఖపట్నం, రాజమండ్రి, ఏలూరు, నర్సాపూర్, విజయవాడ, మచిలీపట్టణం, గుంటూరు, నెల్లూరు,తిరుపతి, అనంతపూర్, కర్నూలు నగరాల్లో నిర్వహింపబడును.

నగరంలో ప్రభుత్వ చేతి పనులు, గృహపరిశ్రమల విక్రయ ఎంపోరియంలో జరుపబడు యీ సప్తాహానికి యీనెల 19 న సాయంత్రం 4 గంటలకు లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ప్రారంభోత్సవం జరుపుతారు.

సప్తాహ సందర్భంగా విక్రయంపై 10 పైసల రిబేటు యివ్వబడును.

ఖమ్మంలో సహకార సప్తాహం

ఖమ్మం, నవం 15

అఖిల భారత సహకార సప్తాహ వారోత్సవములు ఖమ్మం జిల్లాకేంద్ర సహకార బ్యాంకు భవన ఆవరణంలో వారంరోజుల కార్యక్రమం అత్యంత జయప్రదంగా ముగిసింది. బ్యాంకు స్పెషల్ ఆఫీసరు శ్రీ ఆర్. ఎల్. వి. సుబ్బరాయశర్మ ఈ కార్యక్రమాలకు అధ్వర్యం వహించారు.

సహకార ఉద్యమమునకు సంబంధించిన వివిధ శాఖల సమావేశాలు ఈ నెల 4 వ తేదీ మొదలుకొని 10 వ తేదీవరకు జరిగాయి. పలువురు అధికారి అనధికార ప్రముఖులు విచ్చేశారు. ఈకార్యక్రమాలలో పురప్రముఖులు శ్రీయుతులు హీరాలాల్ మోరియా, గెల్లా కేశవరావు, ఎం అక్కయ్య చౌదరి, డా॥ ఉపేంద్రరావు, రాంకిషోర్, కె సుందరరామారావు మరియు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు, డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ బి. తిరుమలరావు, ఖమ్మం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వై. విశ్వనాథం, లెక్చరర్ శ్రీ కె. వై. ఎల్. నరసింహారావు ప్రభృతులు పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగించి, సహకారోద్యమ విశిష్టతలను ప్రచారం చేశారు.

ఈ సందర్భంగా వైజ్ఞానిక ప్రదర్శనలు కూడా నిర్వహించబడినవి.

"డ్రమెటిక్ డే"

గత 12వ తేదిన ఖమ్మం మల్టీపర్పస్ ఉన్నత పాఠశాల విద్యార్థిసంఘం మరియు ఉపాధ్యాయ వర్గం పక్షంగా "డ్రమెటిక్ డే" ఉత్సవం జరుపబడింది.

ప్రసిద్ధ బాలవాఙ్మయకర్త శ్రీ బి. వి. నరసింహారావు ఈ ఉత్సవానికి ప్రారంభోత్సవం చేశారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అబ్దుల్ మజీద్ అధ్యక్షత వహించారు.

విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర అవతరణోత్సవాలు

నూగూరుతాలూకాముమ్మిడివరం గ్రామంలో మరియు కొత్తగూడెం, గొమ్ముగూడెం తదితర గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాలు అత్యంత జయప్రదంగా నిర్వహించబడినవి. ఈ ఉత్సవాలు చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ భూపతిరాజు బుచ్చి వెంకటపతిరాజు అధ్వర్యములో జరిపించబడినవి.

పైగ్రామాలలో బహిరంగ సభలు కూడా జరుపబడినాయి. ప్రజలు అత్యంత ఉత్సాహంతో ఈ ఉత్సవాన్ని జరుపుకొన్నారు. (మా.వి)

కటాంగా పోరాటంలో గాయపడిన భారత సైనికులు

లియోపాల్డువిల్లి, నవం 15

గత సెప్టెంబర్‌లో కటాంగాలో జరిగిన పోరాటంలో గాయపడిన 18మంది భారత సైనికులు హరికొంత చికిత్స నిమిత్తమై ప్రత్యేక విమానములో ఢిల్లీకి పంపబడినారు. వీరి చికిత్స నిమిత్తం ఇక్కడ తగు వైద్య సౌకర్యాలు లేకపోవడమే వారిని ఢిల్లీకి పంపుటలోగల కారణం.

టాంగానీకాతో దౌత్యసంబంధాలు

భారత ప్రతినిధిగా ఎం. కె. వెల్లోడి నియమింపబడవచ్చు

న్యూఢిల్లీ, నవం 15

భారత దేశములో టాంగానీకా హైకమిషనర్‌గా జేనియల్ ఎంఫినాంగా నియమింపబడుతున్నాడు. ఈతను డిసెంబర్ 9 వ తేదీ వరకు ఢిల్లీలో దౌత్య కార్యాలయాన్ని ఏర్పరుస్తాడు. అప్పటివరకు టాంగానీకా స్వతంత్రమవుతుంది.

ఇక టాంగానీకాలో భారత కమిషనర్‌గా ఎమ్. కె. వెల్లోడి నియమింపబడగలరని తెలుస్తున్నది.

కివు రాష్ట్రంలో సమితి కాంగో సైనికుల మధ్య ఘర్షణ

బ్రస్సెల్స్, నవం 15

కివురాష్ట్రములోని కిండు గ్రామములో కాంగో జాతీయ సైన్యము దళాలకు మరియు సమితి సైనికులకు ఘర్షణ జరిగిందని కాంగో వార్తాసంస్థ తెలుపుతున్నది.

నిన్న కాంగో మంత్రి మండలి అత్యవసర సమావేశాన్ని జరిపి ఆర్మీ కమాండర్ జనరల్ విక్టర్ లుండులాను ఆ స్థలానికిపంప నిర్ణయము తీసుకోబడింది. కాంగో సైనికులు సమితి యొక్క 19 ఇటాలియన్ సైనికులను సమితి వైమానిక సిబ్బంది ఇద్దరిని పట్టుకున్నారట.

ప్లవ సం॥ కార్తిక శు॥ నవమి
రా 2-40 శతభిషం తె 4-26
ప వ 12-35 మొ: 2 6 వరకు
(శాలివాహన శకము: 25-8-1883)
16-11-1961 గురువారము

"శత్రుజనులు చెఱచుటయును మిత్రులు బ్రతికించుటయును మిన్నక యాపత్పాతతయును సంపదయు విధాతృఁడు సంధించుజూ వెతఱితోఁ బురుషున్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం 35280

16 నవంబర్ 1961
గురువారము

ప్రధాన మంత్రి అమెరికా పర్యటన

—(o)—

అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ప్రధానమంత్రి శ్రీజవహర్లాల్ నెహ్రూ పర్యటన సమాప్తమైనది. లండన్ నగరములో ఒకరోజు బ్రిటిష్ ప్రధాని మిస్టర్ మాక్మిలన్ కోరికపై ఆగిన తరువాత అమెరికా సంయుక్త రాష్ట్రాలలో శ్రీ నెహ్రూ పర్యటన ప్రారంభమైనది. అమెరికా అధ్యక్షులు మిస్టర్ కెన్నెడీ స్వయముగా శ్రీనెహ్రూను వాషింగ్టన్ నగరమునకు తోడ్కొనిపోయి అపూర్వమైన స్వాగతము నిచ్చినారు. ఈ బ్రహ్మాండమైన స్వాగతము ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూకుగలవ్యక్తిగతప్రాముఖ్యతతో పాటు మనదేశమునకుగల ప్రాధాన్యతను కూడ చాటుచున్నదని చెప్పవచ్చును. ఇటీవల అణ్వస్త్ర పరీక్షల నిషేధము, బెర్లిన్‌నగర భవితవ్యము తదితర సమస్యలమీద భారతదేశము వెల్లడించినఅభిప్రాయాలకు, ప్రధాని శ్రీ జవహర్లాల్ యీ సమస్యల పరిష్కారానికి సూచించిన మార్గాలకు అమెరికాలో అపార్థాలు కల్పించబడినవి; ప్రత్యేకించి అమెరికాపత్రికలు ప్రధాని శ్రీనెహ్రూ విధానాలకు వక్రభాష్యాలు కల్పించి అమెరికా ప్రజలలో భారతదేశము యెడ అనుమానములు కలుగుటకు కొంతవరకు కారణమైనవని చెప్పవచ్చును. ప్రధాని జవహర్లాల్ అమెరికా పర్యటన వలన అచటి ప్రజలలో, పాలకులలో యేర్పడిన సందేహాలు పూర్తిగా తొలగిపోయి భారతదేశ విధానాలను వాస్తవికదృక్పథముతో అవగాహన చేసుకొనుటకు అవకాశములు కలిగినవి. న్యూయార్క్ నగరములో ప్రవేశించిన వెంటనే జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో, టెలివిజన్ కార్యక్రమాలలో శ్రీ నెహ్రూ ప్రపంచము యెదుర్కొంటున్న వివిధ సమస్యలపైన భారతదేశపు అభిప్రాయాలను చక్కగా స్పష్టీకరించినారు. అమెరికాదేశ ప్రజలకు భారతదేశ విధానాలయెడగల ఉత్సుకత, శ్రద్ధలను గమనించినచో అంతర్జాతీయ రంగమున మనదేశము నిర్వహించుచున్న పాత్రకు వారు యెంత ప్రాధాన్యతను యిచ్చుచున్నారో విశదము కాగలదు. అన్ని సమస్యలపై అమెరికా ప్రభుత్వ విధానాలతో మనదేశము అంగీకారమునకు రాలేకపోయినప్పటికిని శ్రీ జవహర్లాల్ వెలువరించిన అభిప్రాయాలు అమెరికా ప్రజలకు సంతృప్తిని కలిగించినవని చెప్పవచ్చును.

అధ్యక్షులు కెన్నెడీతో ప్రధాని నెహ్రూ వివిధ సమస్యలపైన చర్చలు జరిపినారు. మనదేశమునకు ప్రత్యక్షముగా సంబంధముగల సమస్యలతో పాటు అనేక అంతర్జాతీయ సమస్యలు యీ చర్చలలో ప్రాధాన్యతను వహించినవి. కొన్ని సమస్యలమీద భిన్నాభిప్రాయము లున్నప్పటికిని అమెరికా— భారతదేశముల అగ్రనాయకుల మధ్య సంభాషణలు సుహృద్భావపూరిత వాతావరణములో ఒకరినొకరు హృదయపూర్వకముగ అర్థము చేసుకొను రీతిలో జరుగుట మిక్కిలి సంతోషకరమైన విషయము. స్థూలముగా చూచినచో అమెరికా-భారతదేశముల మధ్య వైరుధ్యముల కంటె సామ్యములే యెక్కువ గలవని తోచును. ప్రజాస్వామిక విధానములను, ప్రజాతంత్ర వ్యవస్థను అత్యున్నతముగ గౌరవించు దేశములు అమెరికా- భారతదేశములేనని చెప్పవలెను. వ్యక్తి స్వేచ్ఛ, స్వాతంత్ర్యములను పరిరక్షించుటలో యెవరికిని తీసిపోడనియు, అబ్రహం లింకన్‌వంటి ప్రపంచ మహానాయకుల కోవకు చెందినవాడనియు శ్రీ జవహర్లాల్‌నుగూర్చి ప్రెసిడెంట్ కెన్నెడీ చెప్పినమాటలు అత్యంత గమనార్హములు. అమెరికా-భారతదేశముల గమ్యస్థానము, ఆశయములు ఒకటే యైనను రెండుదేశములు అనుసరించు పద్ధతులలో, మార్గములలో కొంత భేదము కనుపించుచున్నది. తత్ఫలితముగ కొన్ని అంతర్జాతీయ సమస్యలయెడ రెండు దేశములకును అభిప్రాయ భేదము లున్నవని చెప్పవలెను. ఈ అభిప్రాయ భేదములు అమెరికా-భారతదేశముల మధ్యగల స్నేహ సంబంధములకు యేమాత్రమును అడ్డురావలసిన అగత్యము లేదని గట్టిగా విశ్వసించవచ్చును. అంతర్జాతీయరంగమున మనదేశము శ్రీ జవహర్లాల్ నాయకత్వమున అనుసరించుచున్న తటస్థ విధానమును అమెరికా అధ్యక్షుడు మిస్టర్ కెన్నెడీ యెట్టి అరమరికలు లేకుండాప్రశంసించినాడు. దీనిని యిటీవల అమెరికావిధానాలలో వచ్చిన మార్పుగా పరిగణించవచ్చును. అధ్యక్షుడు మిస్టర్ కెన్నెడీ-ప్రధాని శ్రీ జవహర్లాల్‌నెహ్రూల మధ్య జరిగిన సుదీర్ఘమైన చర్చల తరువాత వెలువడిన సంయుక్త ప్రకటన వలన కొన్ని అభిప్రాయ భేదములుస్వల్పముగా ఉన్నప్పటికిని అమెరికా-ఇండియాలు ప్రపంచ శాంతికొరకు సమష్టిగా నాయకత్వము వహించి కృషి చేయుటకు యెక్కువ అవకాశములు కలవని స్పష్టమయినది. ఆఫ్రికా, ఆసియాలలోని దేశముల నుప్రచ్ఛన్న యుద్ధవాతావరణములోనికి యీడ్చవలదను విషయమునను, బెర్లిన్‌నగర స్వతంత్రప్రతిపత్తి, అణ్వస్త్ర పరీక్షల నిషేధము తదితర ప్రధాన సమస్యల యెడను రెండుదేశముల నాయకుల మధ్య యేకాభిప్రాయము కుదిరినది. అమెరికాలో శ్రీ జవహర్లాల్‌కు లభించిన అఖండ స్వాగతమువలన, శ్రీ కెన్నెడీ వెలువరించిన అభిప్రాయముల వలన ఒక విషయము స్పష్టమయినది; శ్రీ జవహర్లాల్ పర్యటనవలన కొద్దిరోజుల నుండి యేర్పడియున్న అనుమానపు తెరలు తొలగిపోయి అమెరికా-భారతదేశముల మధ్యగల మైత్రీ సంబంధాలు మరింత సుదృఢము కావించబడినవి. ఇది ప్రపంచ శాంతి దృష్ట్యా మిక్కిలి ఆవశ్యకమై యున్నది.

అమెరికాలో పర్యటించు సందర్భముననే శ్రీ జవహర్లాల్ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశములో ప్రసంగించినారు. శ్రీ జవహర్లాల్ ఐక్యరాజ్య సమితిలో గావించిన ప్రసంగము సాధారణముగ ఒక దేశనాయకుడు సమితి సర్వసభ్యసమావేశమున పాల్గొనినపుడు చేయు మామూలు ప్రసంగము వంటిది కాదు. మానవజాతి యెదుర్కొనుచున్న వివిధ సమస్యలను సత్వరముగ, శాంతియుతముగ పరిష్కరించవలసిన అవసరమును నొక్కి చెప్పుటతోపాటు సంక్షుభితమైన నేటి ప్రపంచమున ఐక్యరాజ్యసమితి యెంతటి ప్రాధాన్యతను వహించుచున్నదో శ్రీ జవహర్లాల్ వక్కాణించినారు. విశ్వశాంతి కొరకు సహజీవనము తప్పగత్యంతరము లేదనియు, ఐక్యరాజ్య సమితిని పటిష్ఠముగావించవలసిన బాధ్యత ప్రతిదేశముపై కలదనియు శ్రీ నెహ్రూ ఉద్ఘాటించినారు. శ్రీ జవహర్లాల్ శాంతియాత్ర అమెరికాలో విజయవంతముగా ముగిసినది. ఇతర దేశాలలో కూడ శ్రీ జవహర్లాల్ శాంతి యాత్ర విజయవంతము కాగలదని ఆశించుచున్నాము.

భారత పారిశ్రామిక ప్రదర్శనం:

సాంకేతిక ప్రగతితో జగతి ఒక వర్షాపుకారాదు

మానవత్వ విలువలు ఆధ్యాత్మిక సత్యాలూ అడుగంటరాదని ఉపరాష్ట్రపతి హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 15

అధునాతన శాస్త్రీయ పరిణామాలను మన సంప్రదాయ సిద్ధమైన ఆధ్యాత్మిక దృక్పథంతో మేళవించకపోతే అసమానతలు ఆత్మద్రోహ భావనలు, అస్థిరవ్యక్తిత్వాలతో మన ప్రజలు బాధపడవలసి రాగలదని నిన్న ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ హెచ్చరించారు.

భారత పారిశ్రామిక ప్రదర్శనానికి ఢిల్లీలో ఆయన ప్రారంభోత్సవము జరిపారు. ప్రపంచంలోకెల్ల పెద్దప్రదర్శనల్లో యిదొకటి. డిసెంబరు 30 వరకు యీప్రదర్శనం ఉంటుంది. అమెరికా రష్యా, బ్రిటన్, జపాన్, ఇటలీ ఫ్రాన్స్, జర్మనీ మున్నగు మొత్తం 19 దేశాలు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఈప్రదర్శనంలో పాల్గొంటున్నాయి. ఈప్రదర్శనంలో పాల్గొంటున్న విదేశాలు మనదేశపు 70 శాతం దిగుమతులకు, 65 శాతం ఎగుమతులకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.

డా॥ రాధాకృష్ణ తన హాలండ్, హంగరీ, పశ్చిమ జర్మనీ పర్యటనల్ని ప్రస్తావించి అక్కడివారు తాము వైభవోపేతంగా జీవితం గడుపుతున్నప్పటికీ ఆనందంగాఉండవేకపోతున్నామని చెప్పారనీమానవుని ఆనందానికి సంపదే మూలం కాదనీ అన్నారు. సాంకేతిక ప్రగతివల్ల ప్రపంచం ఒక వర్క్‌షాపుగా మాత్రం మారిపోరాదు. మానవత్వ విలువలు ఆధ్యాత్మిక సత్యాలూ అడుగునపడి పోరాదు. సంపదకో అధికారానికో మానవుని వ్యక్తిత్వము అమ్ముడుపోరాదు. మానవాభ్యున్నతికే యంత్రాల్ని మానవుడువాడుకోవాలి అని డా॥ రాధాకృష్ణ ఉద్బోధించారు

భారత పారిశ్రామిక ప్రదర్శన సంభావ్యతుడు శ్రీమదన్ మోహన రూయా స్వాగతోపన్యాసమిస్తూ యీ ప్రదర్శనం కొత్త తరహా ఉత్పత్తి విధానాలకుఇతోధిక వ్యాపారానికిప్రోత్సాహం కల్పించగలదని ఆశించారు.

ఆంధ్రప్రదేశ్ మంటపం

కొత్తఢిల్లీమథుర రోడ్డులోనిభారత సుప్రీంకోర్టుకు ఎదురుగాగల సువిశాలమైన మైదానములో ప్రారంభమైన యీప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్ మంటపము చాలా ఆకర్షకంగా తయారు చేయబడింది.

ఈ మంటపం భారతసుప్రీంకోర్టుకు ఎదురుగా గేటువద్దమొట్టమొదటిదిగా స్థాపించబడినది. ఇది అమరావతి స్తూపం ఆకృతిలో నిర్మింపబడినది. భారతీయ వాస్తు శాస్త్ర చరిత్రలో అమరావతి స్తూప నిర్మాణం విశిష్టమైనదిగా పరిగణించబడుతున్నది. తెల్లని రంగువేసిన స్తూపంపైన బంగారం, ఎరుపు రంగుల సుమాలు మనోజ్ఞంగా అలంకరింపబడినాయి. ఈస్తూపానికి అనుబంధంగా "ఎల్" ఆకారములో నిర్మించిన మంటపంలో విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు, గనులు, భూగర్భ పరిశోధన, పబ్లిక్‌వర్క్స్, వ్యవసాయము, సమాచారశాఖల ప్రదర్శనశాలలను నెలకొల్పారు. మంటపం ముఖద్వారం వద్ద ప్రసిద్ధమైన వరంగల్ గేటు ప్రతిరూపాన్ని సుందరంగా నిర్మించారు నేత్రోత్సవం కలిగించే మొక్కలు, ఫౌంటెన్‌లతో కూడిన పచ్చని ప్రదేశములో నిర్మింపబడిన ఈమంటపానికి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలవద్ద రెండు గేట్లు నిర్మింపబడినాయి. ఆంధ్రప్రదేశ్ కళా ప్రాశస్త్యాన్నీ, పారిశ్రామికోన్నతిని చాటే పెక్కు వర్ణచిత్రాలు, నమూనాలు మొదలైనవి ఈమంటపానికి ప్రత్యేకాకర్షణను చేకూరుస్తున్నాయి.

మార్కోనీ టెలివిజన్ కెమెరా

ఈ ప్రదర్శనలో మార్కోనీవైర్లెస్ టెలిగ్రాఫ్ కంపెనీతాలూకు మార్క్ 4 టెలివిజన్ కెమెరా, 14 అంగుళాల మానిటర్, 21 అంగుళాల మానిటర్‌లను ప్రదర్శిస్తున్నారు ఇవి ఆసంస్థ తాలూకు ఆధునిక టెలివిజన్ పరికరములు మార్క్ 4 టెలివిజన్ కెమెరాలు 14 వాల్యులుమాత్రమే ఉంటవి. అంటే మార్క్ 3 టెలివిజన్ కెమెరా కంటే బరువు చాలా తక్కువ.

ఆలిండియా కాంగ్రెసు అధ్యక్షులు కడెం డాం సందర్శన

కడెం, నవం 15

అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి, రాష్ట్ర ఆర్థిక, పబ్లిక్‌వర్క్స్‌వ్యవసాయశాఖల మంత్రులు శ్రీయుతులు కాసుబ్రహ్మానందరెడ్డి, అల్లూరి సత్యనారాయణరాజు, నూకల రామచంద్రారెడ్డి ప్రభృతులు కడెం డాం చీఫ్ ఇంజనీరు, ఆదిలాబాదు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బి. నారాయణరెడ్డి మొదలయిన వారితో కలసి నిన్న ఉదయము డాం హెడ్‌వర్క్సును డాంకు సంబంధించిన దెబ్బతిన్న కట్టడపు గోడను తిలకించారు.

కాంగ్రెసు అధ్యక్షునితెంట రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వి. బి. రాజు, మాజీమంత్రులు శ్రీయుతులు జె వి. నరసింగరావు, పి. తిమ్మారెడ్డి, ఎ. సి. సుబ్బారెడ్డి, డా॥ యం. చెన్నారెడ్డి, శ్రీమతి రోడామిస్త్రి ఎం. ఎల్. ఏ; ఆదిలాబాదు, కరీంనగర్ జిల్లాలకు చెందిన కాంగ్రెసు ప్రముఖులు కలరు.

డాం గోడ 1958 ఆగస్టులో దెబ్బతిన్నది దీనివల్ల డాం ఆయకట్టులోని 8వేల యకరాల భూములకు నీటి వనరుల సౌకర్యాలకు అవరోధ మేర్పడింది.

రు. 160 లక్షల ఖర్చుతో దెబ్బతిన్న గోడకు మరమ్మతులు చేయటం జరిగిందని వరదగేట్ల నిర్మాణ కార్యక్రమము చురుకుగా సాగుచున్నదని ఆయకట్టు భూములలో ఈయేడు అపీపంట పండించుటకు వీలుగా డాం నుంచి నీరుసరఫరా చేయటము జరిగిందని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవ రెడ్డికి అధికారులు తెలియచేశారు. కాంగ్రెసు అధ్యక్షులు, అధికార్లు తెలిపిన సమాచారాన్ని విని తమ సంతృప్తిని వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్‌లోనిఅన్నిట్రేడ్ యూనియన్లు, సమాఖ్యల సంయుక్త సమావేశము నవంబర్ 17న ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య కార్యాలయములో జరుగుతుంది.

ఉస్మానియా ఎల్.ఎల్.బి. పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, నవంబరు 15

1961 సెప్టెంబర్‌లో జరిగిన ఎల్. ఎల్. బి. ప్రీవియస్ మరియు ఫైనల్ పరీక్షా ఫలితాలు ఈ దిగువ ఇవ్వబడుతున్నాయి:

ఎల్. ఎల్. బి. ప్రీవియస్

ప్రథమశ్రేణి మెరిట్ ప్రకారము: 49 కె. రాజపురుషోత్తమ్, 264ఎస్. సుందరమ్, 394 డి. సుబ్రహ్మణ్యశాస్త్రి, 535 కోశా వసంతకుమారి, 328పి.వి ఎస్. సూర్యప్రకాశ్‌రావు, 23 సి. వి. ఎస్. ఆర్. కృష్ణశర్మ

ద్వితీయశ్రేణి: 1 2 3 4 6 7 9 10 11 12 13 16 20 22 25 26 29 31 32 37 38 39 40 43 44 45 47 48 50 51 52 57 59 60 63 64 65 66 67 68 74 75 77 80 84 87 90 94 96 101 2 6 9 10 12 14 15 16 17 19 22 23 24 26 27 28 29 30 31 32 33 36 37 38 42 43 45 47 53 56 57 59 60 62 69 70 71 74 83 85 91 97 98 201 2 9 18 21 24 26 33 35 36 52 57 59 65 68 69 74 75 78 80 82 83 88 92 99 305 13 14 16 18 20 22 29 30 31 32 35 36 37 40 41 43 48 50 59 64 68 69 72 75 77 79 92 97 99 400 4 9 15 16 20 23 28 41 44 45 55 81 86 90 91 99 500 1 2 9 13 15 20 21 25 28 29 31 32 36 37 43 44 50 54 56 60 66 67 68 70 71 72 74 79 81 82 83 84 86 87 91 94 98 600 3 5 7 8 9 11 13 17 19 23 25 26 35 40 48 50 52 56 69 70 72 73 78 80 84 88 89 90 703 5 7 8 9 10 11 13 14 17 20 24 25 26 29 32 33 34 35 36 38 39 41 43 44 46 48 49 54 59 72 74 77 78 93 94 800 3 4 18 20 21 29 30 37 51 52 53 54 55 58 60 63 64 65 68 71 73 75 77 78 80 81 84 85 86 88 89 90 91 92 93 94 97 98 99 901 2 4 5 6.

ఎల్. ఎల్. బి. ఫైనల్ (న్యూ)

రెండవశ్రేణి: 909 11 12 13 14 16 17 18 19 21 22 23 24 30 31 33 34 35 37 38 39 40 41 42 43 44 50 51 53 57 58 59 60 61 62 63 64 66 67 73 74 77 79 80 81 82 83 84 85 86 88 94 95 96 97 99 1000 1 3 4 8 9 10 13 14 15 18 19 22 23 26 27 28 29 30 31 33 34 36 39 42 45 46 47 48 50 51 56 57 60 62 66 68 69 70 71 75 79 82 91 92 94 96 1101 3 5 6 7 8 9 11 12 13 14 19 23 26 27 29 31 32 40 42 43 45 47 48 49 50 51 53 56 58 59 61 63 67 68 71 72 73 74 77 78 79 80 81 82 83 84 87 88 89 93 94 98 99 1203 4 7 9 11 12 13 15 16 19 20 22 24 28 30 32 33 35 40 41 42 44 45 47 48 51 52 55 56 61 62 66 72 76 83 84 85 86 87 88 89 90 91 92 93 95 96 97 98 99 1303

ఎల్. ఎల్. బి ఫైనల్ (పాత) ఎవరు ప్యాస్ కాలేదు.

బి. ఎడ్. (పాత) సెప్టెంబర్ 61లో జరిగినది 30

73 మూడవశ్రేణిలో ప్రాక్టికల్ థియరీలో ప్యాసయినాడు.

ఆఫ్రికాలో అణుపరీక్షలు

కూడదన్న తీర్మానానికి సమితి రాజకీయ సంఘ ఆమోదం

న్యూయార్క్, నవంబరు 15

ఐక్యరాజ్యసమితి సభ్యత్వ రాజ్యాలు ఆఫ్రికాలో అణుపరీక్షల ఏ రూపములోగూడా కొనసాగించరాదన్న తీర్మానాన్ని సమితి రాజకీయ సంఘము నిన్న ఆమోదించింది ఈ తీర్మానాన్ని 61 దేశాలు బలపరచగా ఫ్రాన్సు యువైచెడ్ స్టేట్సు వ్యతిరేకించాయి. 85 దేశాలు ఓటింగులో పాల్గొనలేదు ఓటింగులో పాల్గొనని దేశాలలో బ్రిటన్ కలదు.

జనసంఘ ఎన్నికల ప్రణాళిక

ఇరువది స్వల్ప సవరణలతో ఆమోదం

వారణాసి, నవం 15

అఖిల భారత జనసంఘ ప్రతినిధి సభ పార్టీ ఎన్నికల ప్రణాళికను స్వల్ప సవరణలతో ఆమోదించింది. ఆమోదింపబడిన ఈ సవరణలు ఇరువదివరకు ఉన్నాయి.

అన్ని రాజ్యాల స్వేచ్ఛా సమానత్వాల ప్రాతిపదికపై ప్రపంచశాంతి పరిపోషణకు ఐక్యరాజ్య సమితితో పూర్తి సహకారాన్ని ఇచ్చుటకు, ప్రపంచ శాంతికి సహకారానికి ఈ ప్రపంచశాంతి బలమైన సాధనగా రూపొందేలా సిసలైన ప్రజా ప్రాతినిధ్య సంస్థగా దీన్ని చేయుటకు సమితి నిబంధనావళిని మార్చుటకు కృషి చేయ జనసంఘం కృషిచేస్తుందని ఈ ఎన్నికల ప్రణాళిక తెలుపుతున్నది. ఇంకా ఈ ప్రణాళికలో భారత దేశానికి భద్రతా మండలిలో శాశ్వత స్థానం కావాలని ఇండియా తనకు సంబంధించని అంతర్జాతీయ వ్యవహారాలలో జోక్యంకలిగించుకొనక తటస్థ విధానాన్ని అవలంబించాలనిఇందులో సూచింపబడింది.

భారతీయ జనసంఘం వచ్చే ఎన్నికల సందర్భంగా ఏ పార్టీతోను పొత్తు చేసుకోవద్దని నిర్ణయించింది. ఐతే ఇది ప్రజాస్వామ్య మరియు జాతీయ శక్తులతో అవసరమైన స్థలాలలో సర్దుబాటు చేసుకోగలదు. ఐతే కమ్యూనిస్టులు కాంగ్రెస్ ముస్లిలీగ్ ద్రావిడ మున్నేత్రకజగంతోఇదిఎట్టిసర్దుబాట్లూ చేసుకోదు.

హిందీలోకి ఉత్తమ గ్రంథాల అనువాదం

యు. పి. విద్యామంత్రి ప్రకటన

వారణాసి, నవం 15

విశ్వ విద్యాలయాలు మరియు కళాశాలలకు పాఠ్యగ్రంథాలుగా ఉపయోగపడేందుకు భారతీయ పౌరాణిక మరియు ఉత్తమ సాహిత్య గ్రంథాలు హిందీలోకి అనువదింపబడగలవని యు.పి విద్యామంత్రి ఆచార్య జుగుల్ కిశోర్ గత రాత్రి వెల్లడి చేశాడు. యు.పి. ప్రభుత్వం ఇందుకై ఒకస్కీమును సిద్ధం చేసిందన్నాడు.

జపాన్ ప్రధాని భారత దేశ పర్యటన

ఈనెల 20 నుండి ప్రారంభం

న్యూఢిల్లీ, నవం 15

జపాన్ ప్రధాని హయాటొ ఇకెడా రేపు కలకత్తాకువస్తున్నాడు. హోటాలోగల ఇండోజపానీస్ ప్రొటో టైప్ ప్రొడక్షన్ మరియు శిక్షణా కేంద్రానికి జరుగనున్న ప్రారంభోత్సవంలో పాల్గొన్న తర్వాత ఇకెడా శుక్రవారము ఉదయము కరాచికి వెళ్ళిపోతారు.

కరాచినుండి ఈ నెల 20 వ తేదీ మధ్యాహ్నం న్యూఢిల్లీకి వచ్చిన తర్వాత వారిద్దరూ జులై భారతదేశ పర్యటన ప్రారంభమవుతుంది.

రాష్ట్ర వైద్య ఉద్యోగుల సంఘ తృతీయ వార్షికోత్సవం

నూతన కార్యవర్గ ఎన్నికలు

హైదరాబాదు, నవం 15

రాష్ట్ర వైద్యశాలల సిబ్బందిసంఘ తృతీయ వార్షికోత్సవ సభలు ఈ నెల 11, 12 తేదీలలో ఏలూరులో సంఘ అధ్యక్షులు శ్రీ యం. వి. భద్రం అధ్యక్షతన జరిగాయి. సభలకు 75 మంది ప్రతినిధులు హాజరైనారు. శ్రీ కె. గురుమూర్తి సంస్థ వార్షిక నివేదికను అందచేశారు. సభలో సభ్యులు తీర్మానాలను ఆమోదించిన మీదట సంఘ కార్యవర్గానికి జరిగిన ఎన్నికలలో నూతన అధ్యక్షులుగా శ్రీఎం.వి. భద్రం తిరిగి ఎన్నికైనారు. ఈ క్రింది వారు కార్యవర్గానికి ఎన్నికైనారు. ఉపాధ్యక్షులు డా॥ రాజ్‌బహాదూర్ గౌడ్ ఎం.పి; శ్రీ బి. ధర్మభిక్షం ఎం.ఎల్ ఏ; ఆర్. నాగయ్య, కె. అప్పారావు ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు కె.గురుమూర్తి, జి రామచందర్, మహ్మదుహబీబుల్లా, కె. ప్రసాదు, కోశాధికారి శ్రీ వై. సోమయ్య.

బ్రిటిష్ గయానాకు భారతీయవారసత్వంగల గవర్నర్

జార్జిటౌన్, నవం 15

జోసఫ్‌లుక్కు బ్రిటిష్ గయానా ప్రధాన న్యాయమూర్తి ఈ కాలనీ గవర్నర్‌గా వచ్చే మంగళవారము నుండి పనిచేయగలరు. ఈ కాలనీ యొక్క 181 సంవత్సరాల చరిత్రలో భారతీయ వారసత్వము గల ఘనజాతీయుడు గవర్నరు కానుండటము ఇదే మొదటిమారు. లుక్కు వయస్సు 44 సంవత్సరాలు.

ఇబ్రాహింపటంతాలూకా రాజకీయ మహాసభ

ఇనాందార్ల బిల్లువల్ల నష్టపడు రైతులకు రక్షణలు కల్పించాలని అభ్యర్థన

హైదరాబాదు, నవం 15

ఇబ్రాహింపటం తాలూకా రాజకీయ మహాసభ నిన్న గుంగాల్ గ్రామములో జరిగింది. ఈ మహాసభలో హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ ఆయకట్టులోని కాలువలను త్వరలో మరమ్మతు చేయాలని ఒక తీర్మానం చేయబడింది.

ఇనాందార్ల బిల్లు అమలుపరచినచో నష్టపడునట్టి ఇనాం భూముల రైతులకు కొన్ని రక్షణలు కల్పించాలని మరో తీర్మానం ద్వారా కోరబడింది.

తాలూకా గ్రామాలకు త్వరగా విద్యుత్తును సరఫరా చేయాలని, బావుల త్రవ్వుకొనుటకిచ్చు సబ్సిడీల విషయంలో న్యాయంగా వ్యవహరించాలని యింకొక తీర్మానం చేయబడింది.

వాతావరణంలో అణ్వస్త్ర ప్రయోగాలు

ప్రారంభించగూడదని కెన్నెడీకి 8 దేశాల ప్రముఖుల అభ్యర్థన

వాషింగ్టన్ నవం 15

అణ్వస్త్ర ప్రయోగాలను వాతావరణంలో పునః ప్రారంభించ కూడదని ఎనిమిదిదేశాలకు చెందిన ప్రముఖ శాస్త్రజ్ఞులు, రచయితలు, వేదాంతులు, కళాకారులు నిన్న అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడీని కోరారు.

కెన్నెడీకి అందచేయబడిన లేఖలో డా॥ ఆల్బర్టు స్కిట్జెట్టరు. బర్టుర్యాండ్ రస్సల్, క్యాసన్, జాన్ కాలమ్సు, లార్డువిడ్‌అర్త్, సి. రాజగోపాలాచారి తదితర ప్రముఖుల సంతకాలున్నవి.

ఈమధ్య జరిగిన అణ్వస్త్రప్రయోగాలవల్ల వాతావరణంలో రేడియో ధార్మికశక్తి అధికమైందని, అమెరికా రష్యా వలె ప్రవర్తించగూడదనీ, వాతావరణ పరీక్షలను పునః ప్రారంభించకుండుటేగాక భూగర్భపరీక్షలకు కూడ స్వస్తి చెప్పాలని, ఆ లేఖలో కోరనైంది.

కెన్నెడీ పేర యీ అభ్యర్థన లేఖ వ్రాయబడినప్పటికీ అణ్వస్త్రములను కలిగిన అన్నిదేశాలు అణ్వస్త్ర పరీక్షలను పునః ప్రారంభించగూడదని కోరబడింది.

భిలాయినుండి బిల్లెట్లు ఎగుమతి

క

హోమీవాడియాస్
సంపూర్ణ
రామాయణం
గేవాకలర్‌లో
8 వ వారం
బసంత్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-0, 9-30.
మరియు
మోహన్ రామా
నిజామాబాద్ వరంగల్
(తెలుగు చిత్రం)
చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

14 వ సంయుక్త వారం
కవితా చిత్రాన్:
వాగ్దానం
(తెలుగు)

తా: నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, గుమ్మడి, చలం, సూర్యకాంతం, గిరిజ.
రీగల్ - ఖైరతాబాద్
రాజేశ్వర్ - సికింద్రాబాద్.
ఆటలు: 6-30, 9-30 గం॥
శ్రీ ఫిల్మ్స్ విడుదల.

4 వ సంయుక్త వారం
భానుఫిల్మ్స్ సమర్పించు:
ఎ. ఎల్. ఎస్. ప్రొడక్షన్స్
జేబుదొంగ
(తెలుగు)
తా॥ ఎమ్. జి. రామచంద్రన్, బి. సరోజాదేవి, తంగవేలు, నంబియార్, నాగయ్య, ఎం. ఎస్. రాజం.
సాగర్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥
మినర్వా - సికింద్రాబాద్.
ఆటలు: 6-00, 9-30 గం॥
—ఈస్టుఇండియా విడుదల.

నేడు మాత్రమే
రాజశ్రీ ప్రొడక్షన్స్:
అభిమానం (తెలుగు)
తా: నాగేశ్వరరావు, సావిత్రి.
అశోక్ - హైదరాబాదు
ఆటలు: 6-0, మరియు 9-30

నేడే చూడండి!
సిటిజన్స్ ఫిలిమ్సు:
గంగా జమున
(టెక్నికలర్)

సంగీతం: నౌషాద్. దర్శకత్వం: నితిన్ బోస్.
తా: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, నాసిర్ ఖాన్.
ప్యాలెస్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్ కమల్ చాదర్‌ఘాట్.
ఆటలు: 9-00, 6-15, 9-30 గం॥
అన్ని థియేటర్లలోను ఉ॥ 10-00 నుండి 1-00 గం॥ వరకు మరియు ఆటల సమయములలో హెచ్చుతరగతులకు అడ్వాన్సుబుకింగ్.
డిస్ట్రిబ్యూటర్స్: సంగీత ఫిలిమ్స్, 168 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

అఖిలభారత రచయితల చతుర్థ సమ్మేళనం

ఈనెల 17నుండి 20వరకు బొంబాయిలో నిర్వహణ

బొంబాయి, నవం 15

చతుర్థ అఖిల భారత రచయితల సమ్మేళనము యీనెల 17 నుండి 20 వరకు బొంబాయిలో జరుగుతుంది. సమ్మేళనమును నిర్వహించుటకు యేర్పాటుచేయబడిన ఆహ్వాన సంఘాధ్యక్షులుగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవన్ వున్నారు.

17 వ తేదిన ఛౌపాటీలోని భారతీయ విద్యాభవన్ థియేటర్‌లో సమ్మేళనమునకు ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవము జరుపుతారు. కన్నడ రచయిత శ్రీ మస్తి వెంకటేశఅయ్యంగార్ అధ్యక్షతవహిస్తారు.

విశ్వవిద్యాలయాలు, సారస్వత సంస్థలు ఎంపిక చేసిన వారితో సహా దాదాపు 70 మంది రచయితలు యీ సమ్మేళనములో ప్రతినిధులుగా పాల్గొంటున్నారు. ప్రారంభోత్సవ సమావేశమేగాక 18, 19 తేదీలో రెండు బహిరంగ సభలు కూడా యేర్పాటు చేయబడినవి. సమ్మేళన సందర్భమున సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శన కూడా యేర్పాటు చేయబడును.

నవంబర్ 20న ఉపాధ్యాయుల కోర్కెలదినం

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘ కార్యవర్గం పిలుపు

విజయవాడ, నవంబర్ 14

కృష్ణాజిల్లా గుడివాడలో ఈమధ్య సమావేశమైన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘ కార్యవర్గం అన్ని జిల్లాల ఉపాధ్యాయ గిల్డులు మరియు సంఘాలను 'ఈనెల 20వ తేదిన ఉపాధ్యాయ కోర్కెల దినం' జరుపవలసిన దిగా ఆదేశించ నిర్ణయించింది.

వేతనంలోపూర్తి కరువు భత్యాన్ని లీనంచేయాలని ఆదనముగా రు. 10 లేక రు.20 కరువుభత్యంగా ఇవ్వాలని పేకమిటీరిపోర్టు రెండవభాగాన్ని (ఉపాధ్యాయుల ఉద్యోగ పరిస్థితులకు సంబంధించి) త్వరగాప్రచురించి దానిని అమలుపరచాలని ఈకార్యవర్గం ఆమోదించిన ఒకతీర్మానంలో కోరబడింది.

ఆల్బర్టు విల్లిలో క్రొత్త ప్రభుత్వం

సమితి ప్రతినిధి ప్రకటన

ఎలిజబెత్ విల్లి, నవంబరు 15

ఉత్తర కటాంగాలో అధికారము కాంగో కేంద్రప్రభుత్వ వశమైనట్లుగా ఇక్కడ సమితి ప్రతినిధి అధికారికంగా వెల్లడిచేశాడు.

ఇప్పుడు ఉత్తర కటాంగా ప్రధాన నగరమైన ఆల్బర్టు విల్లిలో బాలుబకత్ పరిపాలన ఏర్పడింది. దీనికి మిస్టర్ ప్రాన్సిస్ మ్యాంబా నాయకత్వము వహిస్తున్నారు. బాలుబా తెగలవారు కటాంగా అధ్యక్షులు షోంబేకు పూర్తిగా వ్యతిరేకులు.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

శుక్రవారం నవంబరు 17

416.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని: యాదగిరి లక్ష్మీనరసింహ సుప్రభాతం, 6-55 కార్యక్రమవివరణ, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము (విజయవాడనుండి రిలే), 7-30 బుర్డి లక్ష్మీనాయుడు, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్‌గౌడ్ సారంగ్, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12.30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1-00 శ్రీలకు (హిందీ), 1-30 ఉత్తమ్‌రావ్ పాటిల్ ఖయాల్, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6-15 నాటక (ఉర్దూ) ఖవ్వాలి, 7-00 తె-వా, 7-15 గాంధీపథ్ (ఉర్దూ), 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మదరాసునుండి రిలే), 8-30 (ఢిల్లీనుండి రిలే), 8-45 సంగీత కచేరీ (మదరాసునుండి రిలే), 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 టాగూరు పై శశిదాసు ప్రభావం, 9-50 సుగమ్ సంగీత్, 10-00 ఉత్తమ్‌రావ్, పాటిల్: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైద్రాబాద్ ఎ వలె' 12-10 వీణా యుగళం వి. విశ్వనాథం, వి. సరస్వతి, 12-30 హైద్రాబాద్ ఎ వలె, 1-00 రేడియో సంగీతగోష్ఠి ఎమ్. సరోజ, టి. ఆర్. మహాదేవన్, 1.30 (హైదరాబాదు ఎ వలె, 2-00 బుర్డి లక్ష్మీనాయుడు, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె' 6-15 గ్రామస్థుల కార్యక్రమము' 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 అం-వా, 9-15 నృత్య సంగీతం (విజయవాడనుండి రిలే), 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-8 శుభోదయం. 6.35 భక్తి రంజని: (హైద్రాబాదునుండి రిలే). 6-55 ప్రసారవిశేషాలు, 7-00 తె వా, 7-15 గాంధీ మార్గము, 7-30 హైద్రాబాద్ వలె, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 శాస్త్రిగానము. 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-1 కదంబం, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 ని మునిరత్నమ్మ, 1-30 లలిత సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే), 8-30 ఢిల్లీనుండి రిలే, 9-00 అం-వా, 9-15 నృత్య సంగీతం, 9-30 టాగూర్ పైశాలిదాస్ ప్రభావం ఉదాహరణాత్మక కార్యక్రమము (హైదరాబాదు నుండి రిలే), 9-50 సి. మునింత్నమ్మ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఆగ్నేయ ఆసియా ఆహార గోష్ఠి

డిసెంబర్ మొదటి వారంలో హైద్రాబాదులో నిర్వహణ

హైదరాబాద్, నవంబరు 15

ఆగ్నేయ ఆసియా ఆహార గోష్ఠి డిసెంబరు మొదటి వారంలో హైద్రాబాదు నగరంలో జరుగుతుంది భారత దేశమునుండి, ఆగ్నేయ ఆసియా దేశాలనుండి పలువురు ప్రతినిధులు ఈగోష్ఠిలో పాల్గొంటారని భావించబడుచున్నది. గోష్ఠిని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కరు ప్రారంభిస్తారు.

నగరవార్తలు

సికిందరాబాదు నియోజక వర్గాల పోలింగుస్టేషన్ల జాబితా

సికిందరాబాదు నగరము, కంటోన్మెంటు అసెంబ్లీ నియోజక వర్గాల పోలింగు స్టేషన్ల జాబితా ప్రకటించబడింది. 1962 ఎన్నికలకయి ప్రకటించబడిన యీ స్టేషన్ల జాబితా విషయములో అభ్యంతరాలు, సలహాలు రిటర్నింగు ఆఫీసర్ మరియు అడిషనల్ కమిష్నర్ మున్సిపల్ కార్పొరేషన్ హైదరాబాదు (సికిందరాబాదు డివిజన్)కు 1961 డిసెంబర్ 10 లోగా అందజేయవచ్చును. ఆ తరువాత జాబితా నికరపరచబడుతుంది.

నూతన ఆంగ్ల మాసపత్రిక

"ఎన్‌క్వయిరీ" అను ఆంగ్ల మాసపత్రికను నడిపేందుకయి ప్రముఖ జర్నలిస్టు శ్రీ బి ఎస్. రావు సంపాదకులుగా రిజిస్ట్రేషన్ తీసుకున్నారు. గాంధీభవన్ ట్రస్టు ఆధ్వర్యమున యీ పత్రిక నడుపబడుతుంది.

గోలకొండ సిగరెట్ ఫ్యాక్టరీ కార్మికులకు 8 నెలల బోనస్

గోలకొండ సిగరెట్ ఫ్యాక్టరీ కార్మికులు, వారి సంఘము యాజమాన్యముతో రాయబారాలు జరిపి 8 నెలల బోనసును పొందగలిగారు. ఈ బోనస్ ప్రతి కార్మికునకు లభిస్తుంది.

కేశవగిరిలో నెహ్రూ జన్మదినోత్సవము

కేశవగిరి యువజన సంఘం ఆధ్వర్యాన గాంధీగ్రంథాలయం (చందా యినిగుట్ట) ఎదుట నెహ్రూ జన్మదినోత్సవము నిన్న సాయంత్రము వైభవోపేతముగా జరిగింది ఈ కార్యక్రమానికి శ్రీ యం. కేశవులు అధ్యక్షత వహించారు. శ్రీ బి. బుగ్గారాములు స్వాగతము చెప్పారు. శ్రీ యం. పాపయ్య, మహమ్మదుసయ్యదుమీరు, శ్రీ యం. లక్ష్మీనారాయణ, శ్రీ వి. నారాయణ, శ్రీ జి. బ్రహ్మేష్ సభలో ప్రసంగించారు శ్రీ జి. విశ్వనాథము ధన్యవాదాలు చెప్పారు. ఆరోజే బాలల దినోత్సవము కాబట్టి బాల బాలికలకు ఆటల పోటీలు యేర్పాటు చేయబడినవి. "చాచా నెహ్రూ" జన్మదిన సమయములో కేశవగిరి యువజనులు తమ హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేస్తూ, ప్రపంచములో శ్రీ నెహ్రూ చిరకాలము వర్ధిల్లాలని భగవంతుని స్మరించారు.

కె. వై. యం. ఏ. యాజమాన్యాన శ్రీ పండిత జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవ సభ అతివైభవంగా జరిగింది.

శ్రీ కేశవులు శ్రీ పండిత నెహ్రూ పటమును పూలమాలతో అలంకరించారు.

బాలబాలికల ఆటల పోటీలు జరిగినవి. యిందులో గెలిచిన బాలబాలికలకు బహుమతులను వచ్చే జనవరి 26 న వంచిపెట్ట నిర్ణయించబడినది. జి విశ్వనాథం, యం. లక్ష్మీనారాయణ, యం. పాపయ్య గుప్త, వి నారాయణ గుప్త, బ్రహ్మేషర్, బుగ్గారాములు గుప్త తెలుగులో సయ్యద్ మీర్ ఉర్దూలో ప్రసంగించారు.

తదుపరి చాచా నెహ్రూ జిందాబాద్, చాచా నెహ్రూకి జై-జై-బాల, బాలికల నినాదాలతో సభ సమాప్తమైంది.

సెకండరీ గ్రేడ్ టీచర్స్ (నాన్ బేసిక్) సర్టిఫికెట్ పరీక్ష

హయిద్రాబాద్, నవంబరు 15

సెకండరీ గ్రేడ్ టీచర్స్ సర్టిఫికెట్ (నాన్-బేసిక్ సంవత్సరం కోర్సు) పరీక్ష ప్రస్తుతం శిక్షణ పొందుచున్న వారికి, ప్రైవేటు (తప్పిన) అభ్యర్థులకు 1962 ఏప్రిల్‌లో నిర్వహింపబడును. పరీక్షా నిర్ణీత శుల్కము ఆయాశిక్షణాసంస్థల ద్వారా 1961 డిసెంబర్ 5 లోగా ప్రభుత్వ పరీక్షల కమిష్నర్ (ఆంధ్రప్రదేశ్ హైద్రాబాదు)కు చెల్లించాలి. ఆతరువాత అపరాధ శుల్కంతో 1961 డిసెంబర్ 12 వరకు పరీక్షా శుల్కము స్వీకరింపబడును.

1961 అక్టోబర్ పరీక్షలో తప్పిన అభ్యర్థులు 1961 డిసెంబర్ 30 వరకు అపరాధశుల్కం లేకుండా ఆతరువాత 1962 జనవరి 5 వరకు అపరాధశుల్కముతో సహా చెల్లించవచ్చును.

సగము లేక అంతకు పైబడిన విషయాలలో పరీక్ష నిచ్చువారు రు. 10, సగము విషయాలకన్నా తక్కువ వాటిలో పరీక్ష నిచ్చువారు రు. 6 పరీక్షాశుల్కం చెల్లించాలి. నిర్ణీత సమయమును దాటి పరీక్షా దరఖాస్తులను సమర్పించువారు ఒక రూపాయి అపరాధ శుల్కం చెల్లించాలి.

పరీక్షకు కూర్చోదలచిన అభ్యర్థులు తమ శిక్షణాసంస్థలద్వారానేదరఖాస్తు ఫారాలను, పరీక్షాసుమును దాఖలు చేయాలి. దరఖాస్తు ఫారాలు అన్ని శిక్షణాసంస్థలలో లభిస్తాయి. ఏ అభ్యర్థి యూ నేరుగా కమిష్నర్‌కు దరఖాస్తును గాని, శుల్కమునుగాని పంపుటకు వీలులేదు.

ముస్లిం వక్ఫ్ బోర్డు వార్డు కమిటీలు

ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైద్రాబాదు, నవం 15

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న సాయంత్రము షాగంజ్‌లోని ఖానాబాగ్‌లో ముస్లిం వక్ఫ్‌బోర్డుకు చెందిన 5 వార్డు కమిటీలకు ప్రారంభోత్సవం చేశారు. యీ కార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం అధ్యక్షత వహించారు. వక్ఫ్ బోర్డు అధ్యక్షులు డా॥ సయ్యద్ అబ్దుల్ లతీఫ్ ఆతిథులకు సభికులకు స్వాగతం చెప్పారు. లఘుపరిశ్రమలు ఆబ్కారీ శాఖల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్, డా॥ మీర్ వలీఉద్దీన్, అఖాముద్దీన్, రోషన్ అలీఖాన్, సర్దార్ అలీఖాన్ పరిశృతులు సభలో ప్రసంగించారు.

ఉత్తరప్రదేశ్‌లో పి. ఎస్. పి. కి రాజీనామాలు

1100 మంది సోషలిస్టుపార్టీలో చేరిక

హైద్రాబాద్, నవంబరు 15

ఉత్తరప్రదేశ్ జిల్లాలగు అసాంగఢ్‌లో 1000 మంది, మీరుట్‌లో 100 పి ఎస్.పి సభ్యులు తమ పార్టీకి రాజీనామాలిచ్చి సోషలిస్టుపార్టీలో చేరారని, యింకా పెక్కుమందిచేరనున్నారని సోషలిస్టుపార్టీ కేంద్ర కార్యాలయం నిన్న ప్రకటించింది.

ఇంతకు క్రితం గూడా శ్రీ మిఖ్బాల్ లాల్ సక్సేనా ఎం.పి. 15000 సభ్యులతో సహా ప్రజాసోషలిస్టుపార్టీకి రాజీనామా యిచ్చి సోషలిస్టు పార్టీలో చేరిపోయారు.

కారు యజమానులకు హెచ్చరిక

హైద్రాబాదు, నవంబర్ 15

రాత్రివేళల్లో మిరుమిట్లు గొలిపే హెడ్‌లైట్లను వాడకూడదని లోగడ మోటారిస్టులు, ప్రజల సమాచారార్థమై ప్రకటనలు చేయటం జరిగింది. అయినప్పటికీ అనేక మంది కారుయజమానులు తమ కార్లను మిరుమిట్లు గొలిపే హెడ్ లైట్లతో నడుపుతూ ట్రాఫిక్ ప్రమాదాలకు కారకులవుతూ వున్నారు. మోటారు కారు హెడ్ లైట్లపైసగం భాగాన్ని ఒత్తయిన నలుపు లేదా తెలుపు రంగుపూతతో కాని లేకపోతే ప్లాస్టిక్ లేదా ఇతర విధములైన తొడుగులతో కాని కప్పి వేయాలని మోటారు కార్ల యజమానులూ, డ్రైవర్ల సమాచారార్థమై హైద్రాబాదు పోలీసు కమిషనరు ఇప్పుడు మళ్ళీ ప్రకటన చేస్తున్నారు. ఆప్రకారం చేయని వారిపై చట్టరీత్యా చర్య తీసుకొనబడుతుంది.

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ

హైద్రాబాద్, నవంబర్ 15

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రగిడ్డంగుల సంస్థ డైరెక్టర్ల బోర్డు సభ్యులుగా ఈక్రింద పేర్కొన్న వ్యక్తులను కేంద్ర గిడ్డంగుల సంస్థ నామినేటు చేసింది. వీరి సభ్యత్వ గడువు 1961 ఆగస్టు 5 వ తేదీ నుంచి మూడు సంవత్సరాలు.

శ్రీ ఇ.వి. రామయ్య, శ్రీ పైరాం రెడ్డి, శ్రీ జె వి. సోమయాజులు, డిప్యూటీ చీఫ్ ఆఫీసర్, వ్యవసాయ పరపతిశాఖ, రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా, బొంబాయి, (ఎక్స్‌అఫీషియో). డిప్యూటీ సెక్రటరీ, స్టేటర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మద్రాస్ స్థానిక హెడ్డాఫీసు (ఎక్స్‌అఫీషియో)

నెల్లూరులో ఆచార్య రంగా జన్మదినోత్సవం

నెల్లూరు, నవం 15

ఆచార్య రంగా 62 వ జన్మదిన మహోత్సవం నెల్లూరు జిల్లా స్వతంత్ర పార్టీ కార్యాలయములో యీ నెల 7 వ తేది సాయంత్రం 4 గంటలనుండి శ్రీ పెళ్ళకూరి రామచంద్రారెడ్డి అధ్యక్షతన విజయవంతంగా జరిగినది గూడూరు పట్టణ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ మారంరెడ్డి, రమణారెడ్డి రైతు నాయకులు యరబోలు రామచంద్రారెడ్డి, శ్రీ పాండు రంగారెడ్డి, శ్రీ పచ్చవచిన్నయ్య నెల్లూర్ న్యూస్ సంపాదకులు మహమ్మద్ ఇస్మాయిల్ శ్రీ జి. కోదండ రామిరెడ్డి మున్నగు ప్రముఖులు కార్యక్రమములో పాల్గొనిరి. యింకా పి. యం. కె. చౌదరి కూడ పాల్గొనిరి. అధ్యక్షులవారు ఆచార్య రంగా దంపతుల నిస్వార్థ దేశ సేవను గురించి నిరాడంబరత గురించి ఉపన్యసిస్తూ దేశనాయకులైనప్పటికీ ఈనాటికి సొంత కారుసంపాదించుకోజాలకపోయారంటే, వారి నిజాయతీ, వారి ఆదర్శము మార్గదర్శకము కావాలంటూ తనబోటివారెందరికో రైతాంగసమస్యలపట్ల శ్రద్ధ కలిగేటట్లు చేసినందులకు వారు గురుతుల్యులని ఎన్నటికీ వారినాయకత్వం వీడిపోలేమని అధికారము లేకపోయినప్పటికీ ప్రజా హృదయాలలో వారు పూజింపబడుతూనే ఉన్నారన్నారు. జిల్లా స్వతంత్ర పార్టీ కార్యదర్శి శ్రీ ధనెంకుల నరసింహం వచ్చిన వారందరికీ స్వాగతము చెప్పారు.

మెసర్స్ కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైద్రాబాద్, నవంబర్ 15
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్రులు బియ్యం	67-00 61.00
గుజ్జలు	62 00 64 00
నెం 19 నెంబర్లు	50.00 52 50
దొడ్డు బియ్యం	47-00 48 50
గర్కలు	50-00 51-00
నానకరాంలు	52-00 63-00
బంగారుతీగెలు	67-00 68 50
గొట్టెబియ్యం	43-00 45-00
24 నెంబర్లు	7 -00 71-00
ఎస్. కె. కె. బియ్యం	70-00 71-00
కొత్తసాంబర్లు	71-00 80-00
పాతసాంబర్లు	72-00 80-50
కుసుమ బియ్యం	61 00 62-50
పచ్చకొన్నలు	23-00 23-00
చప్పికొన్నలు	84-00 86-75
తెల్లకొన్నలు	87-00 40-50
పసుపు	123-00 127 00
కందులు పెద్దవి	46-00 48 00
కందులు చిన్నవి	40-00 43.00
మినుములు	56.00 58-50
సెనగలు	45-00 49-00
పెసలు	37-00 40-00
పులపలు	80-00 81-00
బెల్లం	80-00 43-0
మిరపకాయలు	100-00 170-00
చింతపండు	85-00 121-00
పుల్లిగడ్డ	16-00 20.00
యెల్లిగడ్డ	95.0 112.00
తెల్ల నువ్వులు	102-00 109-00
అముదాలు	60-00 68.00
ధనియాలు	68.00 71-00
కుసుమలు	45 00 48-00
యిలాతిపల్కు-పెద్దది	103-00 106-00
యిలాతిపల్కు సం॥18	70.00 72-00
బన్సిగోధుమలు	59 00 63-00
శర్బతి గోధుమలు	50-00 55-00
పత్తిగింజలు	32-00 33-00
కందిపప్పు పెద్దది	70-00 72-00
కందిపప్పు చిన్నది	59-00 61-75
సెనగపప్పు	49-00 57-00
మినుపపప్పు	75-00 77-00
పెసరపప్పు	53-00 58-00
పల్కునూనె 10 కిలో	17-75 17-87
కల్నిపిండి	23-75 24-00
అనుములు	34-0-0 39-00

ఈప్రకారము యీరోజు అయిన ధరలువాయించినాము.

బెర్లిన్ సమస్య

పాశ్చాత్య రాజ్యాలు అనుసరించే విధానం

లండన్, నవం 15

బెర్లిన్ సమస్యపై తాము అనుసరించే విధానాన్ని గూర్చి నాలుగు పాశ్చాత్య రాజ్యాలు పూర్తి ఒప్పందానికి రాగల సూచనలుకలవని నిన్న కామన్స్ సభలో బ్రిటిష్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్ తెలిపారు.

ఇప్పుడు బెర్లిన్ సమస్యపై పూర్వం వలె ఉద్రిక్తతలేదని పరిస్థితులు సర్దుకున్నాయని అన్నారు వీరు

కరీంనగర్ ప్రభుత్వ గ్రంథాలయ స్థాయీసంఘం

కరీంనగరం, నవంబర్ 15

ప్రజాస్వామ్య పద్ధతుల ప్రకారము వివిధ పంచాయతీ మున్సిపల్ నామినేషన్, రిజిస్టరు గ్రంథాలయ పక్షమున ఎన్నుకొనబడిన కరీంనగరము జిల్లా ప్రభుత్వస్థానికగ్రంథాలయముసభ్యులు గత నెల 29 న చైర్మన్ శ్రీ వి. వెంకట్ రామారావు అధ్యక్షతన సమావేశమై యీ క్రిందివారితో పుస్తకాల కొనుగోలు సంఘాన్ని యేర్పాటు చేశారు:

శ్రీ పి. వి. నర్సింహారావు (ఎమ్. ఎల్. ఏ), శ్రీ ఎం. వి. నర్సింహారెడ్డి (జిల్లా విద్యార్థి సంఘ అధ్యక్షులు). శ్రీ ఖాజీ బషీరుద్దీన్ (కరీంనగరం మున్సిపల్ చైర్మన్), శ్రీ జి వెంకటరెడ్డి (టా కా డైరెక్టర్), శ్రీ వి. వెంకట్రామారావు (జిల్లా ప్రభుత్వ గ్రంథాలయ చైర్మన్).

ఢిల్లీలో బాలలపండుగ

న్యూఢిల్లీ, నవం 15

ప్రతి సంవత్సరం ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవంనాడు జరిగే పిల్లల దినోత్సవం ఈతడవగూడా దేశంలోని వివిధ ప్రాంతాలలో నిన్న ఉరుపుకొనబడింది.

ప్రధానికి నిన్నటితో 71 సంవత్సరాలు నిండి 72వ సంవత్సరములోప్రవేశించారు. ప్రస్తుతంవారు యునైటెడ్ స్టేట్సు పర్యటనలో ఉన్నారు. అందువల్ల భారత రాజధాని నగరములోని పిల్లలు నిన్న ప్రధాని నెహ్రూకు తమ వేడుకలలో పాల్గొన అహ్వానించలేక పోయారు.

శాసన మండలి సమావేశాలు

హైద్రాబాద్, నవంబరు 15

రాష్ట్ర శాసన మండలి సమావేశాలు నవంబరు 8వ తేదీ సాయంత్రం 4గంటలకు ప్రారంభమవుతాయి.

నేడు 6-15, 9-30 గం.
కమాల్ బ్రదర్స్
అనుమానం
(తెలుగు)
తా: పద్మిని, శివాజీగణేశన్,
ప్రభాత్ హైద్రాబాద్ లక్ష్మి వరంగల్.
చిత్రా సికింద్రాబాద్ తీరందాజ్ గుల్బర్గా
హనుమాన్ - మహబూబ్‌నగర్
రాజరాజేశ్వర్ - నిర్మల్.
—కర్నాటక ఫిల్మ్స్ విడుదల.

నేటి రాత్రి
ఆర్. కె. ఫిల్మ్సు:
ఆవారా
తా: రాజ్‌కపూర్, నర్గీస్, పృథ్వీరాజ్‌కపూర్.
అజంతా
సికింద్రాబాద్.
ఆటలు: 6-15, 9-30

రేపు మ॥ 12-00 కు
గొప్ప విడుదల
హృదయములకరగించు ఉత్తమగాథ
భారతనారి పవిత్ర ప్రేమ గాథ
సదాశివ్ చిత్రాన్:
భాభి కి చుడియాం
మీనా కుమారి, బలరాజ్ సాహని, అజీజ్, మరియు సైలేష్,
భాభి కి చూడియా

నిర్మాత —దర్శకత్వం:- సదాశివ జె. రావ్‌కవి
సంగీతం: సుధీర్
తారలు: మీనాకుమారి, బాల్‌రాజ్ సహానీ, అజీజ్, సీమ, దుర్గాఖోటే, ఓంప్రకాశ్, నూతననటుడు సైలేష్.
నిర్మాత, దర్శకుడు: సదాశివ్ జె. రావ్‌కవి
సంగీతం: సుధీర్
దిల్షాద్ - హైద్రాబాద్.
శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-00, 3-15, 6-15, 9-30 గం॥
ప్రకాష్ అజంతా
మంగల్‌హాట్ సికింద్రాబాద్
శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥
—శ్రీ బాలాజీ పిక్చర్ విడుదల.

రేపు మ॥ 2-30 గం. మ్యాట్నీతో ప్రారంభం
రజతోత్సవం జరుపుకున్న చిత్రం పునః ప్రదర్శనం.
ప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్ ఇల్లరికం (తెలుగు)

తా: నాగేశ్వరరావు, జమున, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి, గిరిజ.
దర్శకత్వం:- టి. ప్రకాశరావు.
రాజేశ్వర్ సికింద్రాబాద్.
—నవయుగ విడుదల.

రేపు మధ్యాహ్నం 12-30 గంటలకు గొప్ప విడుదల
ప్రతివారిని ఆకర్షించు 10 శ్రావ్యమైన పాటలు గలవు.
తనూజ మరియు అశోక్
కేదార్ శర్మాస్:
హమారియాద్ ఆయేగి
తా: అనంతకుమార్, మాధవి, సుజాత, నిర్వాన్.
దర్శకత్వం: కేదార్ శర్మ సంగీతం: స్నేహల్.
జిమ్‌ఖుద్ - హైద్రాబాద్. శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥
మినర్వా - సికింద్రాబాద్. శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

—నూతన్ పిక్చర్స్ విడుదల.

సుప్రీం కోర్టాఫ్ ఇండియాలో అపీలు దరఖాస్తుకు చెందిన నోటీసు

సివిల్ అప్పిలేట్ జూరిస్ డిక్షన్ అపీల్ నం. 598 ఆఫ్ 1960

బొంబాయిలోని హైకోర్టు ఆఫ్ జూడికేచర్ ఫైల్ నం——— లోని డిక్రీ/ ఉత్తర్వు తేదీ———మరియు జడ్జిమెంటు నుండి

భారత రాజ్యాంగంలోని 133 (1) (సి) ఆర్టికిల్ ప్రకారం అపీలు

రాందయాల్ ఘాసీరాం ..... అప్పిలెంటు (లు)

వర్సెస్

ది లేబర్ అప్పిలేట్ ట్రిబ్యునల్ మరియు ఇతర రెస్పాడెంటు (లు)

(1) ది లేబర్ అప్పిలేట్ ట్రిబ్యునల్ ఆఫ్ ఇండియా, బొంబాయి.
(2) పరిషర్నిక్ కార్నిక్ సంఘం, హైదరాబాద్ లకు.

పై వ్యవహారంలో 1961 మార్చి 28వ తేదీన అపీలు దరఖాస్తు న్యూఢిల్లీలోని సుప్రీం కోర్టాఫ్ ఇండియా రిజిస్ట్రీలో అప్పిలెంట్ల తరఫున దాఖలు చేయబడినదని ఇందుమూలముగా తెలిసికొనవలసినది.

సవరించబడిన రీతిని 1950 సుప్రీం కోర్టు నిబంధనలలోని 18వఆర్డర్ కు చెందిన 2వ రూలు ప్రకారం ఈ నోటీసు అందిన తర్వాత 12 వారాల లోగా మీరు మీ కేసు స్టేట్ మెంటు దాఖలు చేయవలసి ఉన్నదని కూడా ఇందుమూలముగా గ్రహించ వలెను. నిర్ణీతగడువు లోగా మీరు మీ కేసు స్టేట్ మెంటు దాఖలు చేయకపోతే అపీలుపై మీకు వ్యతిరేకముగా ఎక్స్‌పార్టీ నిర్ణయం జరుగును.

1961 ఏప్రిల్ 12వ తేదీ

(కె. ఎల్. మెహతా)

అప్పిలెంటు (ల) అడ్వొకేట్

A. A.

రేపు మ॥ 3-00 నుండి గొప్ప విడుదల

మనోహరమైన నృత్యములు, మహత్తర సన్నివేశములతో వినోదము నిచ్చు ఉత్తమ చిత్రం.

శభాష్‌రాజు

తా: నాగేశ్వరరావు. కాంతారావు, రేలంగి, లింగమూర్తి, వాగభూషణం, రాజసులోచన, దేవిక, గిరిజ, మీనాకుమారి.

దర్శకత్వం: రామకృష్ణ — సంగీతం: ఘంటసాల — మాటలు, పాటలు: సముద్రాల (జూనియర్)

అశోక్ - హైద్రాబాద్. అలంకార్ - సికింద్రాబాద్.

ఆటలు:- 3-00, 6-15 మరియు 9-30

మరియు మార్కండేయ వరంగల్. రమేష్ నిజామాబాద్. శీష్‌మహల్ రాయ్‌చూర్.

అలంకార్ లో సోమవారముకుండి ప్రతిరోజు సా॥ 3-00 గం॥ మ్యాట్నీ.

—శ్రీ రాజేశ్వరి పిక్చర్స్ విడుదల.

ఒక ప్రకటన...

ఇదివరకు అనుకున్న షరతుల ప్రకారం టాక్సీరాముడు చిత్రం అలంకార్ లో నిలిపివేయబడుతుంది. అయితే ప్రేక్షకుల సౌకర్యం కొరకు రేపటినుండి దీపక్ మహల్ తోపాటు మనోహర్ లో కూడా ప్రదర్శించబడుతుంది.

టాక్సీ రాముడు

నేడు చూడండి!

దీపక్ మహల్ హైదరాబాద్ 2-30, 6-00, 9-30.

అలంకార్ సికింద్రాబాద్ 6-00, 9-30

—ఈస్టిండియా విడుదల.

Edited Printed and Published by N. Nrotham Reddy M. A. for the Golkonda Publications Lt. Golkonda Printing Press Hyderabad A P

రాష్ట్ర చర్మకార బోర్డు

హైదరాబాదు, నవం 15

చర్మకార పరిశ్రమాభివృద్ధికి, ఇందుకు సంబంధించిన వధశాలను శీఘ్రగతిని అమలు పరచటానికి ప్రభుత్వం కేటాయించిన మొత్తాలను ఉపయోగించే విషయంలో ప్రభుత్వానికి సిఫారసు చేయడానికై చట్టబద్ధమైన చర్మకార బోర్డును నియమించటంలో ఆలస్యం జరుగుతుందనే కారణంగా క్రిందివారితో ఒక తాత్కాలిక చర్మకార బోర్డును ప్రభుత్వం నియమించింది.

డాక్టరు వై. నాయుడమ్మ (డైరెక్టరు కేంద్ర తోళ్ళ పరిశోధనా సంస్థ అధ్యక్షుడు; మద్రాసు), డాక్టరు టి. జియ్యర్ దాసు (శాసనసభ్యుడు) ఉపాధ్యక్షుడు; శ్రీ జె.వి ముత్యాల్ రావు (శాసనసభ్యుడు). శ్రీ జి.ఆర్. పలూన్‌జూకర్ (ఖాదీ, గ్రామపరిశ్రమల కమిషన్, గౌరవ సాంకేతిక సలహాదారు చర్మం), శ్రీ ఎం. రాజారామ్ (శాసనసభ్యుడు), శ్రీ నవాబు మహమ్మదుసలీంఖాన్, శ్రీ బి. ఎల్. ఓ. ఐ.ఎస్. (ప్రభుత్వ పరిశ్రమల శాఖా సంయుక్త కార్యదర్శి). శ్రీ మహమ్మద్ అలీఖాన్ (పరిశ్రమల ఆర్థిక సలహాదారు), శ్రీ సి.ఎస్. శాస్త్రి. ఐ.ఎ.ఎస్. (పరిశ్రమల వాణిజ్యశాఖా స్పెషల్ డైరెక్టరు), శ్రీ మహమ్మద్ హుస్సేన్ (పరిశ్రమల, వాణిజ్యశాఖా తోళ్ళ శాస్త్రజ్ఞుడు కార్యదర్శి) సభ్యులు.

చట్టబద్ధమైన చర్మకార బోర్డు నియమింపబడేవరకుగాని లేక 1961 అక్టోబరు 17వతేదీనుండి ఒక సంవత్సరమువరకుగాని ఏది ముందైతే అంతవరకు యీ తాత్కాలిక బోర్డు తన విధులను నిర్వహిస్తుంది.

రాష్ట్రంలో మాస్టరుప్లాను కైరేసిన సిఫారసుల కనుగుణంగా చర్మకార పరిశ్రమాభివృద్ధికై వివిధ వధశాలనూ నియమావళిని రూపొందించటం, పరిశ్రమల, వాణిజ్యశాఖ నిర్వహించే తోళ్ళ పరిశ్రమలు ఉదాహరణకు, తోళ్ళ చదునుచేయు మోడల్ యూనిట్లు, కాలి తోళ్ళ మోడల్ యూనిట్ల విస్తరణగురించి ప్రభుత్వానికి సిఫారసులు చేయడం, రాష్ట్రంలోని చర్మకార పరిశ్రమల అభివృద్ధికై నికరమైన వధశాలను తయారు చేసి డబ్బు మంజూరికై ప్రభుత్వానికి సిఫారసులు చేయడం, చర్మకార పరిశ్రమల పనివారల శిక్షణకై వధశాలు తయారుచేయడం. శిక్షణ నిచ్చే సంస్థలకు ఋణాలు లేక గ్రాంట్లు మంజూరు చేయుటకు ప్రభుత్వానికి సిఫారసులు చేయడం, వ్యక్తిగతంగానిలేక సహకారపద్ధతిలో తోళ్ళ పరిశ్రమల విస్తరణ, ఉత్పత్తుల మార్కెటింగ్ సౌకర్యాల అభివృద్ధికై అప్పులు లేక గ్రాంట్లు మంజూరు చేయుటకు ప్రభుత్వానికి సిఫారసులు చేయడం, చర్మకార పరిశ్రమల వ్యవస్థానిర్వహణకై హైపవర్ కమిటీ చేసిన వధశాలను అమలు చేయుటకు యీబోర్డుచర్యలు తీసుకుంటుంది. ఈబోర్డు తాను సిఫారసులుచేసిన వివిధ వధశాలు ప్రతిపాదనల అమలును పరిశీలించి వాటి అభివృద్ధిని సమీక్షిస్తూ వివిధ వధశాలను అమలు చేయుటలో గల సాధక బాధకాలను పరిశీలించి, తన్నివారణకై ప్రభుత్వానికి సిఫారసులు చేయుట యీ చర్మకార బోర్డు ముఖ్య విధులు.

——

నల్లగొండ పట్టణ ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు

నల్లగొండ, నవం 15

గత 10వతేదీన బహుళార్థ సాధకోన్నత పాఠశాల నల్లగొండ ఆవరణలో స్థానిక ఉపాధ్యాయసంఘసమావేశము జరిగెను. సమావేశమునకు శ్రీ పి. గోపాల్ అధ్యక్షతవహించిరి శ్రీ కె. రామచంద్రారెడ్డి, రాష్ట్రోపాధ్యాయ సంఘ ఉపాధ్యక్షులు ప్రత్యేక ఆహూతులుగా పాల్గొనిరి. కార్యదర్శి శ్రీ యాదగిరిరావు సమర్పించిన వార్షిక నివేదికను సభ్యులు ఏకగ్రీవముగా ఆమోదించిరి.

శ్రీ వి. నాగభూషణరావు (ఎక్స్ టెన్షియన్ అధికారి) పర్యవేక్షణలో నూతన కార్యవర్గము ఎన్నికలు జరిగెను. శ్రీ డి. పర్వతాలు అధ్యక్షులుగా, శ్రీ ఆంజనేయశాస్త్రి ఉపాధ్యక్షులుగా, శ్రీ ఎస్. నరసింగరావు సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవముగా ఎన్నికైరి శ్రీ ఎ. సంగయ్య కార్యదర్శి పదవికి మరియు శ్రీమతి కనకలూర్థమ్మ కోశాధికారిణి పదవికి పోటీచేసి ఎన్నికైరి.

ఇదే సమావేశమున దేవరకొండ సమితి తూర్పుపల్లి గ్రామ ప్రధానోపాధ్యాయునిపై గ్రామసర్పంచు శ్రీ గోపాల్ రావు జరిపిన దౌర్జన్యమును ఖండిస్తూ ఉపాధ్యాయులు తమ తీవ్ర ఆందోళనను వ్యక్తము చేసిరి. ప్రభుత్వము సర్పంచును వెంటనే పదవి నుండి తొలగిస్తూ సత్వరచర్య తీసుకోవలయునని తీర్మానించిరి.

బాలల దినోత్సవము

ఎల్లారెడ్డిలో

ఎల్లారెడ్డి, నవంబరు 15

తాలూకా యెల్లారెడ్డియందు నిన్న భారత ప్రధాని శ్రీ పండిత జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవము బాలలదినోత్సవ సందర్భములో స్థానిక పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉదయము 8 గంటలకు జరిగిన ప్రభాత్ ఫేరీలో పాల్గొనిరి. తరువాత తమతమ పాఠశాలలయందు నెహ్రూ జన్మదినము బాలల దినోత్సవము అనుసరించి సమావేశములు జరుపుకొని నవంబరు 14 వ తేదీ ప్రాముఖ్యము గూర్చి విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపన్యసించిరి. సాయంత్రమువేళ బాలురఆటల పోటీలు జరిగాయి. పిదప శ్రీ మహమ్మద్ మొహిసిన్ (పురపాలకసంఘాధ్యక్షులు) "నెహ్రూపార్క్" అను పేరుతో బాలుర కొరకు యేర్పాటు చేసిన ఉద్యానవనానికి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ కేశవరెడ్డి (పంచాయతి సమితి ప్రెసిడెంట్) అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. స్థానికపురప్రముఖులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు అధికారు, అనధికారులు సభకు హాజరయినారు. సభ ప్రారంభములో జూనియర్ బేసిక్ పాఠశాల విద్యార్థులు చి॥ యం. విజయలక్ష్మి, కె. వేణుగోపాల్, చాంద్ ఖాన్ నెహ్రూ భాచాపై బాల గేయములు చక్కగా పాడిరి. శ్రీ మహమ్మద్ మొహిసిన్, శ్రీ వెంకటరాంరెడ్డి యం. యల్. ఏ తహసిల్దారు, శ్రీ కె. గణపతి, శ్రీ కె. బలరాం బాలల దినోత్సవము యొక్క ప్రాముఖ్యతను గూర్చి ఉపన్యసించిరి. ఉపన్యాసములో శ్రీ నెహ్రూ గుణగణములను విద్యార్థులుఅలవరచుకొని ఉత్తమపౌరులుగా తయారు కావలెనని హితవు చెప్పిరి.

సభాధ్యక్షులు బాలురకు విద్య యొక్క ఆవశ్యకతను గూర్చి వివరించిన తరువాత పురపాలక సంఘము తరపున శ్రీ మున్సిఫ్ మేజిస్ట్రేట్ ఉత్తమ విద్యార్థులకు బహుమతులు బహూకరించారు. శ్రీ కుమారస్వామి (పురపాలక సంఘ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) వందన సమర్పణతో సభ ముగిసినది. పార్కు, సభా వేదిక అందముగా అలంకరింపబడెను.

పంచాయతీ రాజ్య దినోత్సవము

యెల్లారెడ్డిలో యీ నెల 1న పంచాయతీ రాజ్య దినోత్సవ సందర్భముగా స్థానిక పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర ప్రముఖులు అందరు కలసి ఉదయము 8 గంటలకు నిర్వహించబడ్డ ప్రభాత్ ఫేరీలో పాల్గొనిరి. పతాకారోహణ జరిపి పిల్లలకు చక్కెర గోళీలు పంచిపెట్ట బడెను. బావడివద్ద భాశీస్థలములో సమావేశమునకు హాజరయిన విద్యార్థులు, అధికార మరియు అనధికారులందరును శ్రమదాన రూపములో నేలను సమముట్టము గావించుటకు స్వయముగా అందరుపాల్గొనిరి. అచ్చటనే రేడియో భద్రత కొరకు నిర్మించబడిన గదిలో మున్సిపల్ చైర్మన్ శ్రీ మహమ్మద్ మొహిసిన్ రేడియోప్రారంభోత్సవం చేశారు. పురపాలక సంఘాధ్యక్షులు అధ్యక్షతన జరిగిన సభలో జూనియర్ బేసిక్ పాఠశాల విద్యార్థి చి॥ చాంద్ ఖాన్ పాట, శ్రీ సయ్యద్ బిన్ ఉమర్, శ్రీ కె. రామస్వామి, శ్రీ శ్రీరాములు, శ్రీ కె. బలరాం తదితరులం దరుపంచాయతీరాజ్యదినోత్సవప్రాముఖ్యతీ, ప్రభుత్వ ఆశయములు, ప్రజల సహకారముల గూర్చి ఉపన్యసించిరి.

అధ్యక్షోపన్యాసానంతరము శ్రీ కుమారస్వామి (పురపాలక సంఘ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) ఉపన్యసించి కృతజ్ఞతాభివందనములు తెలిపారు.

——

ఐ. ఎన్. టి యు. సి. తాలూకా శాఖ కార్యాలయం

మానుకోట, నవం 15

మానుకోట తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జె జితేందర్ రెడ్డి యీ నెల 18 వ తేదీ సాయంత్రము యిక్కడ ఐ. ఎన్. టి. యు. సి. తాలూకా శాఖ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. ఐ.ఎన్.టి.యు.సి. తాలూకా శాఖ సంఘ అధ్యక్షులు శ్రీ బి ఎన్.గుప్త కార్యక్రమానికి అధ్యక్షతవహించారు. డా॥ యం. ఐ. ఖాన్, శ్రీ జి.మల్లికార్జున్ సభలో ఉపన్యసించారు. సభకు పుర ప్రముఖులు, మిల్లుల యజమానులు వివిధ కార్మికసంఘాల సభ్యులు హాజరైనారు. శ్రీ కె. సంజీవరావు వందన సమర్పణ చేశారు. ...—

భద్రాచలం ఎడమతట్టు విద్యుదుత్పత్తి కేంద్రం

వంగల్, నవంబరు 15

భద్రాచలం ఎడమవైపుగల ఐదు యూనిట్ల విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రానికి ప్రధాని నెహ్రూ డిసెంబర్ 10వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు.

——

విక్రయపన్ను సవరణ చట్టం.

వ్యవసాయ విక్రయఇంటెగ్రేషన్ బిల్, దుకాణాల చట్టానికి ప్రతిపాదింపబడిన సవరణలు, అక్రాయి, తదితర అంశాలు యీసమావేశములో పరిశీలింపబడతాయి.

కురుగంటి వారికి సాహితీపరుల నివాళులు

గద్వాల సభలో ప్రముఖుల ప్రసంగాలు

(మా విలేఖరి)

గద్వాల, నవం 15

గద్వాలలో యీ నెల 12 వ తేదీ ఆదివారం సాయంత్రం స్థానిక బేసిక్ ట్రైనింగుస్కూలు ఆవరణలో కీ. శే. శ్రీకురుగంటి సీతారామ భట్టాచార్యులువారి జయంతి, "శ్రీ కురుగంటి వ్యాసల వారి" గ్రంథావిష్కరణోత్సవము జరిగినవి, గద్వాలలో నెల కొల్పబడిన శ్రీ కురుగంటి రచనల ప్రచురణ సంఘంవారు యీ సభలను యేర్పాటు చేసినారు. స్థానిక విద్వాంసులు శ్రీమాన్ నంద్యాల అనంత రాఘవాచార్యులు సభకు అధ్యక్షత వహించారు. ఉస్మానియావిశ్వవిద్యాలయ ఆంధ్రోపన్యాసకులు శ్రీ బి. వి. కుటుంబరాయ శర్మ గ్రంథావిష్కరణ గావించారు. ఈసమావేశమున స్థానిక వివిధ విద్యాలయాల విద్యార్థులూ, ఉపాధ్యాయులూ, న్యాయవాదులు, సాహితీపరులు అనేకులు పాల్గొన్నారు.

ప్రార్థనతో సమావేశ మారంభమైనది. శ్రీకురుగంటి రచనల ప్రచురణసంఘంఅధ్యక్షులు శ్రీ టి. వాగప్ప మొదట తమసంఘం పుట్టు పూర్వోత్తరాలను వివరిస్తూ శ్రీ కురుగంటివారి అముద్రిత రచనలను సేకరించి తమకు యిచ్చి తోడ్పడిన శ్రీకురుగంటి సీతారామయ్యగారి కుమారులు శ్రీ కృష్ణమూర్తి (గద్వాల నాయబ్ తహశీల్దారు)నిఅభినందించారు.

కార్యదర్శి శ్రీ కె. వాణేంద్రుడు తమ సంఘ నివేదిక నివేదిస్తూ ఆర్థిక సహాయం చేసినవారిలో 116 రూపాయలు విరాళమిచ్చిన గద్వాలలోని శ్రీ తాణాల నాగయ్యశ్రేష్ఠినీ యథోచితంగా విరాళాలిచ్చి ఆదుకొనిన గద్వాల శాసనసభ్యులు శ్రీ డి. కె. సత్యారెడ్డి,గద్వాలమండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గట్టు నరసింహయ్య శ్రేష్ఠి తదితరులను ప్రశంసించారు.

ఉస్మానియా యూనివర్సిటీ ఆంధ్రోపన్యాసకులు శ్రీబి.వి.కుటుంబరాయశర్మ గ్రంథావిష్కరణచేస్తూ తమ ప్రసంగంలో "గద్వాల ఇంగువ కట్టిన గుడ్డ అని, యీ చేయుచున్న సాహిత్య సాంస్కృతిక పునరుజ్జీవన కృషీ వ్యామోహములు నిరూపించుచున్నవి. తానిక్కడికి వచ్చిన సందర్భములోనే కాకతాళీయంగా యీ మహోపురుషుని జయంతి ఉత్సవంలో పాల్గొనడము మాత్రమే కాక వారి మహత్తర రచనలను ఆవిష్కరించు భాగ్యముకూడా కలగడము అదృష్టమని, తన్నిందులకు ఎన్నుకున్న వాత్సల్యానికి కృతజ్ఞుడనన్నారు. ఈకృషి ప్రశంసనీయమని ఈ సంస్థానపు గత ఖ్యాతిని త్వరలో మీ రందుకొందురన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ తండ్రిగారి రచనల ముద్రణకు తోడ్పడిన శ్రీకృష్ణమూర్తి అభివందనీయులని ఆయన పేర్కొన్నారు. శ్రీ కుటుంబరాయ శర్మ యింకా మాట్లాడుతూ కీ. శే. ఆచార్య కురుగంటి సీతారామయ్య గారు తమకు కొన్ని సమయాలలో ఆదుకొన్న సహాయకులని,తమద్వారికి నిర్హేతుకమైన అనుబంధమున్నదని వారు కన్నులు మూసే తుదిగడియలలో సమక్షమున వుండే యోగం గలిగిందన్నారు.వారు దెబ్బది సంవత్సరములు ఆరోగ్యంగా జీవించారు తుదిగడియలవరకూ కాగితంమీదినుంచి కలాన్ని దింపకుండా రచనా వ్యాసంగంలో నిమగ్నులైనారు. వారు పొందినది అనాయాస మరణము, దైన్యంలేని మరణం. ఇవి అదృష్టజీవి లక్షణాలు.

వీరిది బహుముఖ పరిపూర్ణ పాండిత్యం. వీరికి వేదాలు జిహ్వాగ్రమందుండినవి. సంస్కృత వాచో విధేయత గలవారు. కాని కేవలం యానివర్సిటీల డిగ్రీల అలంకారాలవారు కారు. మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజి నుండి సంస్కృతంలో మొదటి తరగతిలో ఎం. ఏ. పట్టభద్రులైనవారు. ఆ కాలంలో అట్టివారు చాలా అరుదు. శ్రీ కురుగంటి వారి స్మారక చిహ్నముగా మేము కొందరము "హైదరాబాదులో తెనుగూ సంస్కృతములలో యూనివర్సిటీలో మొదటి తరగతిలో పట్టభద్రులయిన వారికినీ రీసర్చిలో ఉత్తములుగా నెగ్గినవారికినీ బహూకృతులు యివ్వవలెనని నిశ్చయించినాము" అని శ్రీ కుటుంబరాయశర్మ తెలియచేశారు.

అధ్యక్షులు శ్రీమాన్ అనంత రాఘవాచార్యులు తమ తుది పలుకులలో ఆంధ్రులను కేవలం ప్రశంసించడమే కాక వారిలోని దౌర్బల్యాలను కూడా పరిశోధనచేసి యెత్తిచూపి నిర్భీకముగా ప్రకటించిన ధైర్యగుణం ఒక్క కురుగంటివారికే దక్కింది అన్నారు. ఈ ఉదాత్తత మన ప్రాచీన నవీన రచయితలలో యెవరికి లేదనవచ్చును. ఐతరేయ బ్రాహ్మణం కాలమునుండి ఆంధ్రజాతి గలదని నిరూపిస్తూ వారి ఉద్రేకమూ అనుకరణా, ఎవరిలోనైనా లీనం కావడం లాంటి గుణాలున్నదొక్క ఆంధ్రజాతికే అని నిరూపించింది ఒక్క కురుగంటివారే అన్నారు ఆచార్యులు గారు.

ఆంధ్రదేశములో వీరశైవ మత వ్యాప్తి,దానిసమగ్రచరిత్ర,విద్యారణ్య చరిత్రల పరిశోధన, వివిధాభిప్రాయముల నిశితవిమర్శ, తీర్పుసహేతుకంగా చేశారు. వారిభాష, వారిరచనా శైలి బాగా గమనించి చదివితే విద్యార్థులకు చక్కనిశైలి అలవడుతుంది. వారి ఈ ఉపన్యాసలహరి అనే గ్రంథం ఉబుసుపోకకు చదువదగినది కాదు. ప్రామాణిక పాఠ్యగ్రంథంగా చదువవలసినది. ఈ గ్రంథ పఠనలవన అనేక చారిత్రిక రహస్య పరిచయమూ, భాషాపుష్టి, శైలివైదగ్ధ్యరామణీయకత్వాలూ సంపూర్ణముగా కలుగగలవు. గద్వాలలోని ఈ సంఘం కృషి ఆదర్శవంతమూ ప్రశంసాత్మకమూకూడ. ప్రాంతీయ వివిధఅజ్ఞాత రచయితల రచనలను కూడా యీ సంఘంవారు సముద్రములు గావించుటకు బూనుకొంటే యెంతో ఉపకృతి కలుగుతుంది అన్నారు శ్రీఆచార్యులవారు.

కార్యదర్శి అభివందనాలతో సభ సమాప్తమైనది.

——

ఉపాధ్యాయ సంఘ నూతన కార్యవర్గం

మంథెన, నవం 15

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘము సమితిశాఖ మంథెన యొక్క వార్షిక ఎన్నికలు యీ నెల 12 న శ్రీ కె. విస్వయ్య, (జె బి ఎస్. ప్రధానోపాధ్యాయులు) అధ్యక్షతన జరిగి ఈ క్రింది కార్యవర్గము ఎన్నుకొనబడినది.

శ్రీ ఎం రామనాథం బి.ఎ. న.ఉ. హైస్కూల్ అధ్యక్షులు. శ్రీ ఎం. రాజేశ్వరరావు ప్ర.ఉ.శిం.పాఠ. పాఠశాల ఉపాధ్యక్షులు, శ్రీజి బుచ్చయ్య బి.ఎస్.సి;బి ఎడ్. కార్యదర్శి. శ్రీ ఎస్. రామారావు ప్ర.ఉ సి.పి.ఎస్. సంయుక్త కార్యదర్శి. శ్రీకె. కిష్టయ్య న.ఉ. కె.బి.ఎస్. కోశాధిపతి.

.....

లోకసభలో దాద్రా, నగర హవేలీల ప్రతినిధి

రాష్ట్రపతి నామినేషన్

న్యూఢిల్లీ, నవం 15

దాద్రా, నగర హవేలీ ప్రాంతాల నుండి లోకసభకు ప్రతినిధిగా శ్రీ సాన్‌జీ రూప్‌జీ ధోడియాను రాష్ట్రపతి నామినేట్ చేస్తూ నేడు ప్రకటించారు.

పోర్చుగీసు పాలననుండి విడివడిన యీ దాద్రా, నగరహవేలీల్ని ఆగస్టు 14 న భారత భూభాగం లో చేర్చుకుంటూ పార్లమెంటులో చట్టం ఆమోదించబడిన సంగతి పాఠకులెరిగినదే.

జిల్లా పరిషత్తు, హైదరాబాదు జిల్లా

టెండర్ నోటీసు

హైదరాబాద్ జిల్లాలో అభివృద్ధి పథకం క్రింద 29 రోడ్ పనులను నిర్వహించడానికి నమోదైన కంట్రాక్టర్ల నుండి సీలు చేయబడిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్లు హైద్రాబాదు జిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు 5-12-1961 తేది మధ్యాహ్నం 3 గంటలలోగా అందవలెను. టెండర్లు 5-12-61 నాడు మధ్యాహ్నం 3-30 లకు విప్పబడును.

క్ర. సం.	పని వివరాలు	ఖర్చు అంచనా	కంట్రాక్టు మొత్తం	ఎర్నెస్ట్‌మనీ మొత్తం	కాంట్రాక్ట్ ఫారం	పని పూర్తిచేయవలసిన గడువు	టెండర్ డాక్యుమెంట్ల రేటు
1.	2.	3.	4.	5.	6.	7.	8.
1.	తాండూరు నుండి కందనల్లికి రోడ్ మెటలింగ్	49500/-	48000/-	1200/-	కె 2	1 ఏడాది	7-14
2.	కందనల్లి నుండి గాజీపూర్‌కు రోడ్ మెటలింగ్	49500/-	48000/-	1200/-	కె 2	1 ఏడాది	7-14
3.	గాజీపూర్ నుండి పెదమల్‌కు రోడ్ మెటలింగ్	60000/-	58200/-	1455/-	కె 2	1 ఏడాది	8-16
4.	హైద్రాబాదు-విశాఖాబాదు పి. డబ్ల్యు. డి. రోడ్ నుండి కాచ్రెడ్డిపల్లికి సి. డి. వర్క్సుతో రోడ్ మెటలింగ్	49500/-	48000/-	1200/-	కె 2	1 ఏడాది	7-14
5.	చెవెళ్ళ-శంకరపల్లిరోడ్ నుండి ధర్మసాగర్‌కు రోడ్ మెటలింగ్	8800/-	8500/-	213/-	కె 2	1 ఏడాది	1-02
6.	తూలెక్కన్ నుండి రామలూర్‌కు మొరం రోడ్ నిర్మాణం, సి.డి వర్క్సు	55000/-	53350/-	1334/-	కె 2	1 ఏడాది	7-14
7.	దిండిగల్లు నుండి మల్లంపేటకు రోడ్ నిర్మాణం	33000/-	32000/-	800/-	కె 2	1 ఏడాది	6-12
8.	మోరంగ్‌పల్లినుండి మొతుంకుపల్లికి మొరంరోడ్ నిర్మాణం, సి.డి.వర్క్సు	60000/-	58200/-	1455/-	కె 2	1 ఏడాది	8-16
9.	మేడ్చల్ నుండి దిండిగల్‌కు రోడ్ నిర్మాణం	49500/-	48000/-	1200/-	కె 2	1 ఏడాది	7-14
10.	మొతుకుపల్లి నుండి రామాపూర్‌కు మొరం రోడ్ నిర్మాణం, సి. డి. వర్క్సు	55000/-	53350/-	1334/-	కె 2	1 ఏడాది	7-14
11.	రామపూర్ కోటపల్లి నుండి మొరం రోడ్ నిర్మాణం, సి. డి. వర్క్సు	44000/-	42700/-	1018/-	కె 2	1 ఏడాది	7-14
12.	గడ్డాంపల్లి నుండి కుటుకుచెర్లకు మొరం రోడ్ నిర్మాణం, సి. డి. వర్క్సు	60000/-	58200/-	1455/-	కె 2	1 ఏడాది	8-16
13.	కుల్ చెర్ల నుండి పుట్టపాడుకు మొరం రోడ్ నిర్మాణం, సి. డి. వర్క్సు	55000/-	53350/-	1334/-	కె 2	1 ఏడాది	7-14
14.	పుట్టపాడు పి. డబ్ల్యు. డి. రోడ్ నుండి మొరం రోడ్ నిర్మాణం, సి. డి. వర్క్సు	55000/-	53350/-	1334/-	కె 2	1 ఏడాది	7-14
15.	కోటపల్లి నుండి ఓగులాపురంకు మొరం రోడ్ నిర్మాణం, సి. డి. వర్క్సు	40000/-	38800/-	970/-	కె 2	1 ఏడాది	6-12
16.	ఓగులాపురం నుండి పెద్దమల్‌కు మొరం రోడ్ నిర్మాణం, సి. డి. వర్క్సు	40000/-	38800/-	970/-	కె 2	1 ఏడాది	6-12
17.	మునిపల్లి కలాన్ నుండి పొత్తూరుకు మొరం రోడ్ నిర్మాణం, సి. డి. వర్క్సు	40000/-	38800/-	970/-	కె 2	1 ఏడాది	6-12
18.	పత్తూరు నుండి బుద్ధెరకు మొరం రోడ్ నిర్మాణం, సి. డి. వర్క్సు	49500/-	48000/-	1200/-	కె 2	1 ఏడాది	7-14
19.	ధారూర్ నుండి కోటపల్లికి మొరం రోడ్ నిర్మాణం, సి. డి. వర్క్సు	55000/-	53350/-	1334/-	కె 2	1 ఏడాది	7-14
20.	మంచాల్ నుండి ఆరుట్లకు మొరం రోడ్ నిర్మాణం, సి. డి. వర్క్సు	27500/-	26700/-	670/-	కె 2	1 ఏడాది	6-12
21.	ఆగునూరు నుండి బషీరాబాద్‌కు మొరం రోడ్ నిర్మాణం, సి. డి. వర్క్సు	55000/-	53350/-	1334/-	కె 2	1 ఏడాది	7-14
22.	విశాఖాబాద్ నుండి కేరల్లిమీదుగా ధారూరుకు (లింకులు కలుపుతూ) మొరం రోడ్ నిర్మాణం, సి. డి. వర్క్సు	58800/-	56550/-	1414/-	కె 2	1 ఏడాది	8-16
23.	ఎల్లాల నుండి మహబూబ్‌నగర్ జిల్లా సరిహద్దు దేవనూర్ వరకు రోడ్ నిర్మాణం, సి. డి. వర్క్సు	55000/-	53350/-	1334/-	కె 2	1 ఏడాది	7-14

ఈ దిగువ నంతకంచేసినవారి కార్యాలయం నుండి వాటి రేటు ప్రకారం డబ్బు కట్టిన చలాన్ అందజేస్తే టెండర్ డాక్యుమెంట్లు కార్యాలయం పనిచేసే వేళల్లో 29-11-1961 నుండి 2-12-1961లోగా పొందవచ్చును. దిగువ పేర్కొన్న హెడ్ క్రింద టెండర్ డాక్యుమెంట్లు రేటు డబ్బును హైద్రాబాదు జిల్లాలోని ఏ సబ్ ట్రెజరీలోగాని కట్టాలి.

ఎస్. డిపాజిట్లు మరియు అడ్వాన్సులు (డిపాజిట్ ఎస్. బి. ఐ.)
ఇతర డిపాజిట్ అకౌంట్లు-లోకల్ ఫండ్స్ డిపాజిట్లు—
ఎ. జిల్లా ఫండ్స్-జిల్లా పరిషత్ ఫండ్, హైద్రాబాదు జిల్లా.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
జిల్లా పరిషత్, హైద్రాబాదు జిల్లా.